VISALAANDHRA Phone No 75301 ఉదయం *** Regd No H/V1/49

విశాలాంధ్ర

702047

సంపుటి 24 సంచిక 200 | విజయవాడ 28—10—74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం : రేపు సింగరేణి కార్మిక సమ్మె వాయిదా

కొత్తగూడెం, అక్టోబరు 27

కేంద్ర ప్రభుత్వం యిచ్చిన హామీ దృష్ట్యా ఈ నెల 28 29 తేదీలలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరుపతలపెట్టిన సమ్మె వాయిదా వేయబడినట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం కొమరయ్య నేడు ఒక ప్రకటనలో తెలియచేశారు

కార్మికుల కోర్కెలను గురించి చర్చించేందుకు ప్రభుత్వం నవంబరు 13 న సమావేశం ఏర్పాటు చేసినందున సమ్మె వాయిదా వేయబడినట్లు ఆయన తెలిపారు.

ఇదీలోకం

"డబ్బు లేనివాళ్ళకి దేవుని దర్శనమూ లేదని నేనీ యాత్రలోనే తెలుసుకున్నా"

భద్రాచలంలో దొంగసారా అమ్మేముఠా అక్రమాలు

భద్రాచలం, అక్టోబర్ 27

దొంగసారా అమ్మే ఒక ముఠా ఇక్కడ గిరిజనులను వేధిస్తూ, కమ్యూనిస్టు కార్యకర్తలపై దొంగకేసులు బనాయించడం జరుగుతున్నది

గొర్రెదేవిపేటకు చెందిన పాండు దొంగ సారాయి అమ్మకాలద్వారా వేలకొలదిసొమ్ము అర్జించాడు

పాండు, అతని ఏజంట్లు అల్లాడి కుమార స్వామి (లీడరు) 'అల్లాడి సత్యనారాయణ, అల్లాడి సూరయ్య, అల్లాడి రాములు ఈ నెల 20 వ తేదీన పూసమీళయ్య ఇంటిపై దాడి జరిపి రు 800 దోచుకున్నారు ఇంట్లోవున్న తొన్నలు, పెనలు విత్తనాలను బయట పారబోశారు.

తముకూ తీ విధంగా పదేపదే దాడులు జరపడం గిరిజనులకు ఆందోళనకరంగా పరిణమించింది.

గిరిజనులను రక్షించడానికి పూనుకొన్న కమ్యూనిస్టు కార్యకర్తలపై దొంగ కేసులు పోలీసుల సహాయంతో బనాయిస్తున్నారు

సారాయి అమ్మకానికి లైసెన్సు పొందివున్న పాండు గొర్రెదేవిపేట తోటపల్లి నందిగామ, నందిగంపాడు గ్రామాల్లో దొంగ సారాయి అమ్మకాలు చేస్తున్నారు

ఒరిస్సా రాష్ట్రంలోని మోటుగ్రామం మండి ఒక్క ట్రిప్పుకు 50 బారెల్సు దొంగ సారాయి తీసుకొనివచ్చి లీటర్ రు 12 చొప్పున అమ్మకం చేయడం జరుగుతున్నది.

ఈ విషయం ప్రొహిబిషన్ అధికారులకు తెలిసినప్పటికి ఎట్లాంటి కార్యాలు తీసుకోవడం లేదు

మామూళ్ళ క్రింద ఎక్సైజ్ అధికారులకు కేంకొలదిసొమ్ము ముట్టచెప్పబడుతుంది

వీరితో స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీమంతుల గోపాలరావుకూడా కుమ్మక్కై కమ్యూనిస్టులమీద, గిరిజనులమీద కేసులు బనాయించడంలో తోడ్పడటం జరుగుతున్నది

ఈవిషయాన్ని తెలియచేస్తూ గిరిజనులు కమ్యూనిస్టు కార్యకర్తలు పోలీసు మూవరం పెండెంటుకు డిప్యూటీసూపరింటెండెంటుకు మెమోరాండాలు అందజేశారు

సోవియట్ నుండి 23 వేల టన్నుల న్యూస్ ప్రింటు కొచ్చిన్ రేవుకు రాక

కొచ్చిన్ అక్టోబరు 27

మరెట్ రాజీ అనే సోవియట్ నౌక 23 వేల టన్నుల న్యూస్ ప్రింటును నేడు కొచ్చిన్ రేవుకు తీసుకొచ్చింది

ఇంతవరకు కొచ్చిన్ రేవులో ఇంతపెద్ద మొత్తం న్యూస్‌ప్రింటు దిగుమతి కాలేదని రేవు అధికారులు తెలిపారు.

మృదులా సారాభాయ్ మృతి

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ప్రముఖ సాంఘిక కార్యకర్త, షేక్ అబ్దుల్లా రాజకీయ సహధర్మచారిణి మృదులా సారాభాయ్ నేటి ఉదయం మరణించారు

రక్తపు పోటుతో బాధపడుతున్న ఆమెను అక్టోబరు 18 వ తేదీన అమెరికా ఇన్ సిమ్యాట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చేర్చారు

గత మూడు రోజులుగా ఆమె పరిస్థితి ప్రమాదకరంగావుంది నేటి వుదయం 8 30 గంటలకు ఆమె మరణించారు.

ప్రధాని సంతాపం

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ మృదులాసారాభాయ్ ఇంటికి వెళ్ళి ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు మృదులాసారాభాయ్ మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వెల్లడించారు

20 కిలోల నల్లమందు, 7 రివాల్వర్లు స్వాధీనం

పరిహద్దు భద్రతా దళాలచే

న్యూఢిల్లీ, అక్టోబర్ 26

పరిహద్దు భద్రతా దళాలు గత గురువారంనాడు బోపోకి - అమృతసర్ రోడ్డు మీద మత్తు పదార్థాల స్మగ్లర్లు పట్టుకొని అరవిందగల 20 కేజీల నల్లమందు, 7 రివాల్వర్లు స్వాధీనం చేసుకున్నాయి

పరిహద్దు భద్రతా దళాలు తీవ్రంగా అరోడ్డుమీద గస్తీ తిరుగుచుండగా, మోటారు సైకిలుమీద ఇద్దరు వెళ్ళడం కన్పించింది. వారు చెక్‌పోస్టువద్ద ఆ మోటారు సైకిల్‌ను ఆపడానికి ప్రయత్నించగా మోటారు సైకిల్ వెనుక సీటుపై కూర్చున్న మరొక వ్యక్తి కాల్పులు జరిపాడు

భద్రావతి ఉక్కు కర్మాగారానికి రు.2.6 కోట్ల లాభాలు

బెంగుళూరు అక్టోబరు 27

ప్రభుత్వ రంగంలోని భద్రావతి ఉక్కు కర్మాగారానికి 1973 74 లో రు 2 6 కోట్ల లాభాలు వచ్చాయి 1972 73 లో వచ్చిన లాభాలు రు 1 2 కోట్లు మాత్రమే.

కర్నాటక పరిశ్రమల మంత్రి శ్రీ యస్ యం కృష్ణ నక్రికా విలేకరుల సమావేశంలో పై విషయాన్ని తెలియజేస్తూ కర్మాగారం ఉత్పత్తి రు 37 25 కోట్లకు చేరుకున్నదని అన్నారు

దేశంపట్ల బాధ్యతను గుర్తింప చెయ్యడమే విద్య లక్ష్యం

అఖిలభారత సిక్కు ఎడ్యుకేషన్ కాన్ఫరెన్సులో రాష్ట్రపతి ప్రసంగం

కాన్పూరు అక్టోబరు 26

యువకుల యువమహిళల అవసరాలను అవగాహన చేసుకోవలసిన తక్షణావశ్యకత కలదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దిన్ అలీ అహ్మద్ నేడు అన్నారు

విద్యార్థులకు డిగ్రీలు యివ్వడమే విద్య లక్ష్యం కాదనీ వారు దేశానికి అవసరమనీ దేశంపట్ల, సమాజంపట్ల వారికి ఒక విధమైన బాధ్యత కలదని వారిచేత గుర్తించి చెయ్యడమే విద్య లక్ష్యంగా వుండాలనీ అయన చెప్పారు

పుస్తకాలలోవున్న విజ్ఞానాన్ని విద్యార్థులకు బోధించడం విద్యాలక్ష్యం కాదనీ విద్యార్థులు వ్యక్తిగతంగా స్వావలంబన విధానాన్ని అలవర్చుకుని తన వ్యక్తిగత హోదాకోసంకాక దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడటమే విద్యాలక్ష్యంగావుండాలనీ 52 వ అఖిలభారత సిక్కు ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌సమావేశాన్ని ప్రారంభిస్తూ పేర్కొన్నారు

మనం విజ్ఞానశాస్త్ర యుగంలో జీవిస్తున్నాం ప్రపంచంలో మనం అగ్రస్థానాన్ని సాధించగలిగితే మన యువతరానికి అత్యంత అదుపాటనమైన పరిశోధనావకాశాలు కలుగుతాయని ఆయన చెప్పారు.

ఉపాధికల్పనకు అనుగుణమైన పద్ధతిలో విద్యా విధానంలో మార్పు తీసుకురావలసిన అవశ్యకత ఎంతోవుంది

కృషిపరమైన విద్యకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలనీ అందుకు యీ మహాసభ మార్గదర్శి కావాలనీ ఆయన చెప్పారు

లోక్‌సభ స్పీకర్ శ్రీ జి యస్ ఢిల్లాన్ ప్రసంగిస్తూ సిక్కుల ప్రగతిని నిరాశపరచే పట్ల యువతరంలో వైముఖ్యం పెర్పడుతుందనీ పృథక్తరాలవాదం కొంతవరకు తగ్గిపోయిన తమ ఆలోచనలు వ్యక్తి పెన్పించ క్రియాశీలమైన ఆలోచన పద్ధతిని పెంపొందించాలని చెప్పారు

ఎక్కువగా పాఠశాలలు కళాశాలలు స్థాపించేందుకు సిక్కు ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సుకు న్యాయమైన రేటుకు భూమి యిస్తామనీ ఇతర సౌకర్యాలు కల్పిస్తామనీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్ ఎన్ బహుగుణ హామీ యిచ్చారు

గాయత్రీ దేవి నగల దోపిడి

న్యూయార్క్, అక్టోబరు 26

జైపూర్ మాజీరాణి శ్రీమతి గాయత్రీదేవి నేడు న్యూయార్క్‌లో తనముగ్గురు సహచరులతో కారులో ప్రయాణిస్తుండగా ఒక సాయుధుడైన వ్యక్తి కారులో ప్రవేశించి వారివద్దగల రు 50 వేల డాలర్ల విలువగల వజ్రాలు ఆభరణాలను తీసుకెళ్లాడని పోలీసులు చెప్పారు

గాయత్రీదేవి ఆమె ముగ్గురు స్నేహితులు వార్‌డోర్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో ఏస్రిల్ ఇన్ ప్యారిస్ కు వెళ్ళి తిరిగివస్తుండగా ఈ సంఘటన జరిగింది.

వీరు ప్రయాణం చేస్తున్న కారును బలవంతంగా నిర్జన ప్రదేశానికి తరలించి, వారి వద్దగల ఆభరణాలను తీసుకొని పరారైనట్లు పోలీసులు తెలిపారు.

తన నాయకత్వానికి ప్రమాదంలేదని అబ్దుల్ గఫూర్

పాట్నా అక్టోబరు 27

సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ఇప్పటికీ రాష్ట్రం పెలవలం వున్నందున ఆయనను రాష్ట్రం నుంచి బహిష్కరించే సమస్యేలేదని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ నిన్నఇక్కడ తెలిపారు

రాష్ట్రంలో ప్రస్తుత ఆందోళనను నిర్వహిస్తున్న జయప్రకాశ్‌ను రాష్ట్రంనుంచి బహిష్కరిస్తారా? అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ గఫూర్ పై విషయం చెప్పారు

మీ నాయకత్వానికి ప్రమాదమేమీ లేదా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ గఫూర్ ఈ క్రింది విధంగా అన్నారు

బీహార్ లెజిస్లేటర్ కాంగ్రెస్‌పార్టీ నాయకునిగా నేను ఇప్పటికీ కొనసాగుతున్నాను రైల్వే మంత్రి శ్రీ యల్ యన్ మిశ్రా మద్దతు తనకున్నంతకాలం నాయకత్వ మార్పు సమస్య వుండదు జయప్రకాశ్ ఉద్యమంవల్ల ఏర్పడిన పరిణామం ఏ విధంగా ఎదుర్కోవలసినదీ మా సమస్య

రైల్వే మంత్రి శ్రీ యల్ యన్ మిశ్రాకు నాకు అభిప్రాయభేదాలున్నవని చెప్పటం బూటకం మాత్రమే. నాపై శ్రీ మిశ్రాకు దురభిప్రాయాలు కలుగజేయడమే కొందరు వృత్తిగా పెట్టుకున్నారు. ప్రతి విషయం మీద శ్రీ మిశ్రాకు వివరణివ్వడం నాకు బాధ్యతపడు. మా ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలను గురించి కలకత్తా కనేవారు పూనా ప్రసంగంలో మాత్రమే వివరిస్తున్నారు.

డి. పి. ధార్‌తో చర్చలు

కేంద్ర ప్రణాళికామంత్రి శ్రీ డి పి. ధార్‌ను నేడు ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నాయకులు కలుసుకొని రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై చర్చలు జరిపారు

రాష్ట్ర సంక్షేమ ప్రణాళికను గురించి చర్చించేందుకు శ్రీ ధార్ ఇక్కడకు వచ్చారు. తనిని 28 వ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బరువా ఇక్కడకు వచ్చేవరకు శ్రీ ధార్ ఇక్కడే వుంటారు.

నేడు శ్రీ ధార్‌ను కలుసుకున్న వారిలో శ్రీ శంకర్ దయాళ్ సింగ్ (యం పి), పి. పి. పి అధ్యక్షులు శ్రీ నీలాం సంజీవరెడ్డి (యం పి) శ్రీ రామలఖన్‌సింగ్ యాదవ్, పరిశ్రమలమంత్రి శ్రీ కుంజ్రాలాల్ సింగ్ వున్నారు

చర్చల అనంతరం శ్రీ ధార్ పత్రికల వారితో మాట్లాడుతూ రాజకీయ కార్యక్రమం మీద తాను ఇక్కడకు రాలేదని, రాష్ట్ర ప్రణాళికపై చర్చలు జరిపేందుకు మాత్రమే వచ్చానని తెలిపారు

వరదలు, కరువువల్ల రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులవల్ల శ్రీమతి గాంధి తీవ్ర ఆందోళన చెందుతున్నారని అయనన్నారు. సస్యాలు, అవసరాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పంపిన విపత్కరపు కేంద్రం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు

వరదలు కరువువల్ల జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందం త్వరలో రాష్ట్రంలో పర్యటించగలదని ఆయన తెలిపారు

కీసింగర్ న్యూఢిల్లీ రాక

కమ్యూనిస్టుపార్టీచే సి.ఐ.ఏ.వ్యతిరేక ప్రదర్శన

న్యూఢిల్లీ, అక్టోబరు 27

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్ భారత్‌లో మూడు రోజులపాటు అధికార పర్యటన జరిపేందుకు నేడు న్యూఢిల్లీ చేరుకున్నారు

విదేశాంగమంత్రి వై బి చవాన్ వ్యవసాయమంత్రి జగ్‌జీవన్‌రాం ప్రభృతులు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం పలికారు

ప్రదర్శన

కిసింగర్ రాక సందర్భంగా న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ముందు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన గొప్ప ప్రదర్శన జరిగింది.

సి ఐ ఎ కార్యకలాపాలను నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దపెట్టుననినాదాలుయిచ్చారు

ప్రదర్శకులు రాయబార కార్యాలయం ప్రధాన ద్వారానంపరకు వినాదా లిచ్చుకుంటూ వెళ్ళారు రాయబార కార్యాలయం చుట్టూ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు

భారత్ అమెరికా సంబంధాల వృద్ధిని తమ పార్టీ వ్యతిరేకించడంలేదని, తమ పార్టీ వ్యతిరేకించేదల్లా సి ఐ ఏ కార్యకలాపాలను హిందూమహాసముద్రంలోని అమెరికా పై సైనిక స్థావరాలనే నని ప్రదర్శన నిర్వాహకులు తమతో అన్నారని పి. టి ఐ విలేకరి తెలుపుతున్నారు

కీసింగం పర్యటనవల్ల రెండు దేశాలమధ్య సుహృద్భావం

శ్రీమతి గాంధి ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

అమెరికా విదేశాంగశాఖ మంత్రి కిసింగర్ భారత్ పర్యటనవల్ల రెండు దేశాల మధ్య సహృద్భావం పెంపొందగలదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

ఢిల్లీ మండి హౌజువద్ద నేషనల్ హెరాల్డ్ పత్రికకు యిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీమతి గాంధీ పై విధంగా తెలిపారు

అమెరికాతో సత్సంబంధాలు ఏర్పాటుకు భారతదేశం ఎల్లప్పుడు కృషి చేస్తూనే వుంది అయితే అమెరికా తన ప్రపంచ వ్యూహంలో భారతదేశాన్ని కేవలం మాత్రంగా మాత్రమే పరిగణించిందని అన్నారు

అమెరికా పై బరికి శ్రీమతి గాంధీ అనేక కారణాలను తెలియజేశారు అయితే ఈ కారణాలన్నీ చాలా విచిత్రంగా వున్నాయి భారత దేశంతోస్నేహం యితరదేశాలతోఅమెరికాకు గల స్నేహసంబంధాలకు ఎలాంటి అవరోధం కాదేదని అన్నారు భారతదేశం లేకుండా యీప్రాంతంలో సుస్థిరత అసాధ్యం; అభివృద్ధిని సాధించడంకూడా సాధ్యం కాదు పాకిస్తాన్‌ను, భారత దేశాన్ని ఒకే గాట కట్టటానికి వీలులేదు మనది చాలా పెద్ద దేశం; మనం తీవ్రమైన ప్రమాదాలను ఎదుర్కొంటున్నాం అని ఆమె అన్నారు

భారతదేశం అమెరికా సహాయాన్ని కోరిందా లేదా అన్న విషయంపై తీవ్ర వాదోపవాదాలు జరుగుతున్నాయి ప్రతిష్ఠకోసం మనం ప్రాకులాడటంలేదు మన శేదైనా సహాయం కావలసివస్తే ఎలాంటి సంకోచం లేకుండా అడుగుతాము అయితే ఇది యాచించటం మాత్రం కాదు అయితే దీన్ని యాచించటంగా అమెరికా భావిస్తున్నది అయితే ఇతర దేశాల విజ్ఞప్తులను ఈ విధంగా ఎరిగణించటంలేదని ఆమె అన్నారు

గతంలో అమెరికానుండి సహాయం తీసుకున్నాం భవిష్యత్‌లో సహాయం చేయదలిస్తే తీసుకుంటాం అయితే మనకు అవసరమైన రంగాలకు సహాయం చేస్తేనే తీసుకుంటామని అన్నారు అయితే వారి విధానాలను వారే నిర్ణయించుకోవలసి వుంది అన్నారు.

సమైక్యతా సాధనకై తెలుగు భాష

— శ్రీ వెంగళరావు

హైదరాబాద్ అక్టోబరు 27

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మధ్య సమైక్యతను సాధించేందుకు తెలుగుభాష అధికార భాషగా ప్రవేశపెట్టబడిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఇక్కడ అన్నారు.

అఖిలభారత తెలుగు భాషా ఉత్సవంలో ముగింపు ఉపన్యాసమిస్తూ శేషం రాజకీయ కర్యాలు పరిస్కారమార్గాలు సమైక్యతను సాధించుకోవడం జరిగింది.

సర్వీస్ ట్రిబ్యునల్‌కు ఎస్. జి. ఓ సంఘం వ్యతిరేకత

హైదరాబాద్ అక్టోబర్ 27

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి షట్కోణ పద్ధతిలో ఏర్పాటు చేయనున్నసర్వీస్ ట్రిబ్యునల్‌వల్ల ఆంధ్రప్రదేశ్ ఎస్ జి వో అసోసియేషన్ తీవ్రవ్యతిరేకతను తెల్పింది.

అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శ్రీ ఎ శ్రీరాములు (ఎం ఎల్ ఏ) ఒక ప్రకటనలో ఆ పథకం ప్రకారం ఉద్యోగులు కోర్టులకు వెళ్ళే హక్కులేదని తెలిపారు.

ట్రిబ్యునల్ చేసే నిర్ణయాలు ఉద్యోగులను బద్దులనుచేసి, ప్రభుత్వాన్ని చేయవని తెలిపారు

ప్రభుత్వం ఆ నిర్ణయాలను మార్చడం సవరించడం రద్దుచేయడంగాని చేయవచ్చునని అయన తెలిపారు

షట్కోణ పథకంలోని ఈ ప్రత్యేక నిబంధన ఉద్యోగులకు రాజ్యాంగ చట్టంలో గ్యారంటీచేయబడిన ప్రాథమిక హక్కులపై దాడి చేయడమే అవుతుందని తెలిపారు

6 కేజీలబంగారం 2 క్వింటాళ్ళ వెండి స్వాధీనం

కాంధ్రా, అక్టోబరు 27

అల్‌గానీజిల్లా విస్తాపిన్ గ్రామంలో శ్రీ గులాబ్‌చంద్ దగరక అనే వ్యాపారి నుండి 6 కేజీల బంగారం 2 క్వింటాళ్ వెండిని సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు నిన్న స్వాధీనం చేసుకొన్నారని యిక్కడకు అందిన వార్తలవల్ల తెలియవచ్చింది

అభ్యంతరకర పత్రాలు స్వాధీనం

మంగళూరు అక్టోబరు 27

స్థానిక కనమ్సు అధికారులు నిన్న ఇక్కడ ఒక నివాసగృహంపై దాడిచేసి అనేక అక్రమపాయల అక్రమ అక్రమ బదీలీలు ఒప్పందాలకు సంబంధించిన అభ్యంతరకర పత్రాలుగల సూట్‌కేసును స్వాధీనపరచుకున్నారు

హోలలోని కాదుపెడ్ ప్రక్కనగల పెంట కుప్ప క్రింద భూమిలో ఈ సూట్‌కేస్ పాతిపెట్టబడివుంది

ఈ సందర్భంగా డివిజినల్ ఇనకల్ మేనేజర్‌తో సహా నలుగురు ఉద్యోగులను అరెస్టుచేసి కారికట్ జైలుకు పంపారు

ఈ హోలు యజమాని ప్రస్తుతం తిరువనంతపురంజైలులో నిర్బంధంలో వున్నాడు

పేపర్ పంపిణీలో ఏకైక ఏజెన్సీ పద్ధతి కిస్వస్తి

న్యూఢిల్లీ అక్టోబరు 27

పేపర్ పంపిణీలో ఏకైక ఏజెన్సీ పద్ధతిని రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి ఎ పాయ్ నేడిక్కడ వెల్లడించారు

ప్రజాస్వామ్యం సోషలిజం ప్రభుత్వ రంగం" అనే అంశంపై ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు

ఏకైక ఏజెన్సీ పద్ధతి మూలంగా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్నారు

కొత్త యంత్రాల దిగుమతికి అనుమతి యివ్వాలని కొన్ని పేపర్ ఫ్యాక్టరీలు పట్టు బడుతున్నాయన్నారు

వినిమయ వస్తువుల ఉత్పత్తిలో ప్రభుత్వ రంగం ప్రవేశించడం దేనికి మేలని శ్రీ పాయ్ అన్నారు పేపరు ఉత్పత్తి చిత్రణ కార్యక్రమాన్ని ఫాక్టరీ యజమానులు అమలు జరపాలని కోరారు

రు. 50-100 ల పోస్టల్ ఆర్డర్లు

న్యూఢిల్లీ అక్టోబరు 27

తంతి తపాలాశాఖ నవంబరు 1 వ తేదీ నుంచి రు 20 30 40 50 100 ల పోస్టల్ ఆర్డర్లను కొత్తగా ప్రవేశ పెట్టబోతున్నది.

నేడిక్కడ విడుదల చేసిన అధికార ప్రకటనలో పై విషయం తెలిపారు

రెండుకొత్తగస్తీబోట్లు

బొంబాయి అక్టోబరు 27

మ్యాగ్లింగ్ నిరోధక కార్యక్రమాల్లో భాగంగా నేడిక్కడ రెండు కొత్త గస్తీ బోట్లను జలాల్లోకి వదిలారు

ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణాబ్ ముఖర్జీ వాటిని జలాల్లోకి వదిలారు

అతివేగంగా పయనించే ఈ బోట్లతో మెషీన్‌గన్లు రాడార్, వైర్‌లెస్ సిస్టమ్స్ అమర్చబడ్డాయి.

కేంద్రం ఇటీవల ఇలాంటివి మొత్తం 20 బోట్లను దిగుమతి చేసుకుంది

ప్రదేశ్ షాప్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వార్షిక సభ

హైదరాబాద్ అక్టోబరు 27

ఆంధ్రప్రదేశ్ అర్ షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వార్షికసభ నేడిక్కడ ప్రారంభమైంది.

కేంద్ర పునరావాస సరవరాల డిప్యూటీ మంత్రి శ్రీ వెంకటస్వామి వార్షిక సభను ప్రారంభిస్తూ కనీస వేతనాలను పొందడానికి షాప్సు గుమస్తాలంతా సంఘటితం కావాలన్నారు

నిర్మాణ వ్యవసాయ కార్మికులు షాపు గుమాస్తాలు లేబర్ యాక్టులవల్ల ప్రయోజనం పొందడం లేదన్నారు

సంఘటితం కానందువల్లనే పాడు దోపిడీకి గురవుతున్నారన్నారు

'కేరళ ప్రభుత్వాన్ని కూల్చటం సులభంకాదు' శ్రీ సుందరయ్య ఒప్పుకోలు

కన్నూర్, అక్టోబర్ 27

కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలదోయడం సులువుకాదని మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి సుందరయ్య అంగీకరించారు.

గుజరాత్‌లో ప్రభుత్వాన్ని కూలదోయడం అంతకష్టం అనిపించలేదనీ అయితే అక్కడి పరిస్థితులకు కేరళలో ఉన్నపరిస్థితులకు పోలికలేదని ఆయన నిన్న యిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు కేంద్ర ప్రభుత్వాన్ని కూలదోసి దాని స్థానంలో ప్రతిపక్ష పార్టీల ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు అఖిలభారత స్థాయిలో ఎట్టి ఏర్పాటు లేదని అన్నారు

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పన్నుల విధానరణతోసహా అందోళనను తమ పార్టీ కొనసాగిస్తుందని అన్నారు

'భాగ్యలక్ష్మి' లాటరీ ఫలితాలు

టికెట్ నెం బి-363789కి బంపర్ ప్రైజ్

హైదరాబాద్ అక్టోబరు 27

రు 5 లక్షల భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ లాటరీ బంపర్ బహుమతి టికెట్ నెంబర్ బి-363789 కు లభించింది

రు 50 000 ల ప్రత్యేక బహుమతి డి 305128 కు వచ్చింది.

నాలుగు సీరీస్‌లకు ప్రకటించబడినమొదటి బహుమతులు వరుసగా ఎ 614579 బి 336688, సి-010750, డి 088817 కు లభించాయి.

బంపర్ బహుమతిని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రత్యేక బహుమతిని ఆర్థిక మంత్రి శ్రీ పి రంగారెడ్డి మొదటి బహుమతులను వద్దిరాజు ఎస్ టి రామారావు ఉపాధ్యక్ష శారద రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ శంగ్ జాన్‌జాన్ ఉద్రా తీశారు.

శ్రీధార్ పాట్నా రాక

పాట్నా అక్టోబరు 27

ప్రణాళికా శాఖమంత్రి శ్రీ డి పి. ధార్ నిన్న ఇక్కడికి వచ్చారు

తరువాతి శ్రీధార్ కాంగ్రెసుతిప్పేదర్లతో రాష్ట్ర రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు.

కేరళ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేయబోదు

శ్రీ అంటోనీ వెల్లడి

కొచ్చిన్, అక్టోబరు 27

కేరళలో ప్రస్తుతంవున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెసుపార్టీ వచ్చే సంవత్సరం రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేయబోదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. కె. అంటోనీ తెలియజేశారు

ఎర్నాకులం ప్రెస్‌క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేయటానికి కాంగ్రెసుపార్టీ ఏర్పాటు చేయదలచిన ఐక్యసంఘటనలో బహుజన ప్రజాతంత్ర పార్టీలకు నిర్ణయాత్మకమైన పాత్రకలదని వుంటుందని తెలియజేశారు

కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీ ముస్లిమ్ లీగ్, ఆర్ యస్ పి పి యస్ పి లతో గల ప్రస్తుత సంఘటన కొనసాగకపోవచ్చునని లేదా కొనసాగకపోవచ్చునని చెప్పారు అయితే నూతన ఐక్యసంఘటన ఏర్పాటు విషయంలో కాంగ్రెసుపార్టీ మొట్టమొదట తన పార్టీలతోనే చర్చలు ప్రారంభించగలదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పర్యటన

హైదరాబాద్ అక్టోబరు 27

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దిన్ అలీ అహ్మద్ ఆంధ్రప్రదేశ్‌లో నవంబరు13 నుండిమూడు రోజులు పర్యటిస్తారని నేడిక్కడ తెలియవచ్చింది

19 వ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా జూబిలీహాలులో జరిగే చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు

రాజమండ్రి సమీపంలో గోదావరిపై నిర్మించిన రైలు రోడ్డు వంతెనకు ఆయన 20 వ ప్రారంభోత్సవం చేస్తారు 21 వ తేదీన శ్రీ అహ్మద్ నాగార్జునసాగర్‌లో పర్యటిస్తారు

అరబ్‌శిఖరాగ్రసమావేశం ప్రారంభం

రాబత్, అక్టోబరు 27

అరబ్ దేశాల ప్రయోజనాలదృష్ట్యా విభేదాలను ఎక్కువగా పరిగణించరాదని జోర్డాన్, పాలస్తీనా నాయకులకు మొరాకో రాజు హసన్ నిన్న విజ్ఞప్తి చేశారు

అరబ్ దేశాల ఏడవ శిఖరాగ్ర సమావేశాన్ని ఆయన ప్రారంభిస్తూ ఇజ్రాయిల్‌తో గల వివాదంలో తమ లక్ష్యాలు సాధనకు అరబ్ దేశాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అక్టోబర్ యుద్ధం అనంతరం జరిగిన సంవత్సరానికి ఈ సమావేశం జరుగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రధానమైన అనేక విషయాలలో అరబ్ దేశాలు తమ దృక్పథాన్ని మార్చుకోవలసివుందని చెప్పారు

జోర్డాన్‌లోని పాలస్తీనా ప్రజలకు ఎవరు బాధ్యులు? అన్న విషయంపై జోర్డాన్ రాజు హుస్సేన్ పాలస్తీనా కమాండోల మధ్యగల వివాదాన్ని ప్రస్తావిస్తూ ఈ సమస్య సమసిపోయిందని అన్నారు ఎలేదాలను పరిష్కరించవలసి వుందని అన్నారు అరబ్ దేశాలతో సహకరించవలసిందిగా జోర్డాన్‌రాజు హుస్సేన్ పాలస్తీనా నాయకులు అరాఫత్‌లకు అయన విజ్ఞప్తి చేశారు.

పశ్చిమసహారా సమస్యకు ఏకపక్ష లేక పాక్షిక పరిష్కారాలను కుదుర్చుకోరాదని విజ్ఞప్తి చేశారు

బహిరంగ సమావేశం గంటపాటు జరిగిన అనంతరం రహస్య చర్చలు ప్రారంభమయ్యాయి

హసన్ మధ్యవర్తిత్వం

జోర్డాన్ రాజు హుస్సేన్ పాలస్తీనా నాయకులు అరాఫత్‌ల మధ్యగల విభేదాలను అందరికీ ఆమోదయోగ్యమైన రాజీ పరిష్కారాన్ని రూపొందించడంవలనేనని మొరాకో రాజు హసన్‌ను పొరుగు అల్జీరియా రాజు హువారీ బౌమెడియన్ అధ్యక్షులు అన్వర్‌సాదత్ సిరియా అధ్యక్షులు అసాద్ అల్జీరియా అధ్యక్షులు చౌమెడిన్‌లు కోరినట్లు సమావేశం వర్గాలు తెలియజేశాయి

డిశంబరులోగా జర్నలిస్టుల 3 వ వేతన సంఘం

హుబ్లీ, అక్టోబ

విశాలాంధ్ర

1974 అక్టోబరు 28 సోమవారం

మేధావుల వలస: అమెరికా నయావలస దోపిడీ

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆసియా, ఆఫ్రికా దేశాలను అమెరికా, ఇంగ్లాండు తదితర అభివృద్ధి పొందిన పెట్టుబడిదారీ దేశాలుసరికొత్త రూపంలో దోపిడీ చేసే విధానమే తమ దేశాలకు మేధావులను తరలించుకొనిపోయే విధానం

పైసా పెట్టుబడి లేకుండా వర్ధమాన దేశాలనుండి సుశిక్షితులైన, నిపుణులైన డాక్టర్లను, ఇంజినీయర్లను శాస్త్రజ్ఞులను గత దశాబ్దకాలంపైగా ఈ దేశాలు దిదుమతిచేసుకొంటున్నాయి

ముఖ్యంగా భారతదేశం నుండి ఏటేటా వేలాది మేధావులు అమెరికాకు వలస పోతున్నారు 1971లో ఆసియా దేశాలన్నింటినుండి అమెరికాకు వలసపోయిన 11102 మంది డాక్టర్లలో ఒక్క భారతదేశంనుండే 4226 మంది వెళ్ళారు ఇందులో 2859 మంది ఎమ్ డి లున్నారట!

అమెరికాలో ఒక్క డాక్టరును తయారుచేసుకోవాలంటే 83 వేల డాలర్లు (రు 6 లక్షల 22 వేలు) అవుతుంది అంటే ఒక్క ఏడాదిలో కేవలం డాక్టర్ల వలన ద్వారా భారత దేశం రు 260 కోట్లు పైగా నష్టపోయింది అమెరికా లాభపడింది అమెరికాకు వలసపోతున్న ఇంజినీయర్లు శాస్త్రజ్ఞులతో సహా కలుపుకొంటేఏడాదికి సుమారు రు 600 కోట్లకుపైగాభారతదేశం నష్టపోతున్నదని ఇటీవల భారత ప్రధాని స్వయంగా ఒప్పుకున్నారు

ఒకప్పుడు భారతదేశంనుండి దక్షిణాఫ్రికాకు, తూర్పు ఇండియా దీవులకు చౌక కూలీలను సామ్రాజ్యవాదులు తీసుకొని పోయేవారు ఈనాడు మేధావులను చౌక కూలీలుగా అమెరికా ఇంగ్లాండు దేశాలు తీసుకొనిపోవడం జరుగుతూంది.

మనదేశ జనాభాకు, డాక్టర్ల కుగల నిష్పత్తియూ స్థే బహుశా ప్రపంచంలో అట్టడుగున ఉండే దేశాలలో భారతదేశంఒకటిగా ఉంది ఆరోగ్యం, వైద్య సదుపాయాలు లేకదేశంలో ప్రజలు అలమటిస్తున్నారు కాని డాక్టర్లు ఇంత పెద్దయెత్తున వలసపోతున్నారు అదే విధంగా నిర్మించవలసిన పదీలాల ప్రాజెక్టులు ఇతర నిర్మాణాలు పరిశ్రమలు ఎన్నో ఉండగా ఇంజినీయర్లు శాస్త్రజ్ఞులు పెద్ద సంఖ్యలో వలస పోతున్నారు

ఈ పరస్పర వైరుధ్యానికి పైకి కనబడే కారణాలు మన దేశంలో ఈ మేధావులకు అవకాశాలు మృగ్యంకావడం, అతి విషమస్థితిలో ఉన్న నిరుద్యోగం మున్నగునవి కానీ దీనికంతకూ నిజ కారణాలు సామ్రాజ్యవాద దేశాల దోపిడీ విధానం, గుత్త పెట్టుబడిదారీ విధానాలే తప్ప వేరొకటి కాదు

ఇన్నాళ్ళుగా సామ్రాజ్యవాద దేశాలు ఆసియా-ఆఫ్రికా దేశాలను తమకు ముడిసరకులను సరఫరాచేసే దేశాలుగా, తమ పారిశ్రామిక సరుకులకు మార్కెట్టుగా దోచుకున్నాయి తదుపరి తమ సాంకేతిక ప్రావీణ్యం, పారిశ్రామిక పెట్టుబడి ఎగుమతిద్వారా దోచుకున్నాయి ఈ నాడు నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాల స్వావలంబనకు, పారిశ్రామికీకరణకు వినాశం కల్గించే నయా వలస వాద పద్ధతుల్లో ఒకటిగా చాకచక్యంగా మేధావులను తరలించుకొనిపోయే రూపంలో దోపిడీ చేస్తున్నాయి

ఒక్క సోషలిస్టు దేశాలు మాత్రమే వర్ధమాన దేశాల పారిశ్రామికీకరణకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని భారీ, కీలక పరిశ్రమలను యిస్తూ, మన మేధావులకు తమ దేశాలలో ఉన్నత సాంకేతిక శిక్షణ యిచ్చి తిరిగి మన దేశాలకు పంపుతున్నాయి

భారత ప్రభుత్వం అవలంబించిన పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా వలన మన ఆర్థికాభివృద్ధి స్తంభించిపోయి నేడు సంక్షోభంలో చిక్కుకొని దేశంలో తయారవుతున్న మేధావులను సైతం వినియోగించుకోలేక పోతోంది ఇంజినీయర్లు గుమస్తాలుగా పనిచేయవలసిన, నిరుద్యోగులుగా ఆత్మహత్యలు చేసుకోవలసిన దుర్భర పరిస్థితులకు కారణం- నేటి పెట్టుబడిదారీ అభివృద్ధి విధానమే డాక్టర్ హరగోవింద ఖోరానావంటి ప్రపంచ విఖ్యాత శాస్త్రజ్ఞులు సైతం ఇతర దేశాలకు వలసపోతేనేతప్ప రాణించలేని శోచనీయ పరిస్థితులు నేడు భారతదేశంలో ఉన్న మాట నిజం

అందుచే భారత ప్రజలు పెట్టుబడిదారీ అభివృద్ధిపంథాకు, అజేవిధంగా పెట్టుబడిదారీ ప్రపంచంతో ఆర్థిక సంబంధాలకు స్వస్తిచెప్పి పెట్టుబడిదారీయేతర పంథాలో సోషలిస్టుదేశాల సహకారంతో దేశ ఆర్థిక పురోభివృద్ధికి స్వావలంబనకు పురోగమించిన నాడే మేధావులవలస ఆగిపోతుంది భారత మేధావులు కూడా దేశభక్తి ప్రేరితులై ఈ పెట్టుబడిదారీ విషమ చక్రాన్నుండి మన దేశం బైటపడటానికి తద్వారా తమ మేధాశక్తి జాతీయ పురోభివృద్ధికి వినియోగపడటానికి అనువైన పరిస్థితులను సృష్టించడంలో తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చడానికి పూనుకోవాలి

అమెరికా, ఇంగ్లండు దేశాల నయావలసవాద దోపిడీ స్వరూపాన్ని వీరు గుర్తించినప్పుడే తమ వలసల ద్వారా తమ మాతృదేశం ఎంత నష్టపోతున్నదీ వీరు తెలుసుకోగలరు.

రాజేశ్వరరావు ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 28

కమ్యూనిస్టుపార్టీపై శ్రీ జయప్రకాశ్ చేసిన ఆరోపణలను ఖండిస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు చేసిన పత్రికా ప్రకటనలో యిలా వుంది

తన సంపూర్ణ విప్లవంలో అనుయాయులు చేయబోయే హింసాయుత చర్యలను కార్యకలాపాలను కప్పిపుచ్చుతునేందుకు జయప్రకాశ్ యీ ఆరోపణలు చేస్తున్నారన్న నిర్ణయానికి రాకతప్పదు

కమ్యూనిస్టు పార్టీపై జయప్రకాశ్ విషం కక్కడానికి గల కారణాలను సులభంగా అర్థంచేసుకోవచ్చును ఆయన ప్రతీహత విప్లవాన్ని బీహార్ కమ్యూనిస్టు పార్టీ గట్టిగా ఎదుర్కొనటం దానిని అరికట్టటంలోను యితర రాష్ట్రాలకు విస్తరింపచేయకుండా అడ్డుకొట్టటంలో కీలకమైన పాత్రను వహించింది.

అందుకే ఆయన కమ్యూనిస్టుపార్టీపై అంతగా విషం కక్కుతున్నారు తన పథకం క్రింద జయప్రకాశ్ నమీకరించిన పాసిస్టు సంఘవ్యతిరేక శక్తులు స్మగ్లర్ ముఠాలు వక్రత చేసి బీహార్‌లో హింసాయుత ఘటనలు నిర్వహించాయి మూడు రోజుల బీహార్ బంద్ పండర్వంగా యిటువంటి హింసాయుత ఘటనలు 28 చోట్ల జరిగాయి ఈ గూండాదారులకు రాజకీయ వ్యక్తిగత బాధ్యతలను జయప్రకాశ్ నిరాకరించగలరా? ఈ ఘటనలపై విస్తృతమైన విచారణ జరిపించాలని బీహార్ కమ్యూనిస్టుపార్టీ ఐదారుకుముందే కోరింది నిజానికి యిలా జరిగిన పోలీసు పెడుతున్న జయప్రకాశ్ అటువంటి విచారణకు సిద్ధమేనా? అని ప్రశ్నిస్తున్నాను

అన్నిరకాల హింసాయుత చర్యలకు, ప్రైవేట్ ప్రకటనలు అస్త్రం విధ్వంసానికి కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకమని స్పష్టం చేయదలచుకున్నాను ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కార సాధనకు ప్రజా ఉద్యమాలే మార్గమని విశ్వసించేవాళ్ళం అందుకే యీ ఉద్యమాలు నిర్వహిస్తున్నాం ధరల వ్యతిరేక దొంగవిల్వాల వెలికితీత, కల్తీ నిరోధక ఉద్యమాన్ని బీహార్‌తోపాటు దేశవ్యాపకంగా ప్రారంభించాం ఈ సమస్యపై ముమ్మరిని ఎవరైనా వేలెత్తి చూపగలరా? -

బీహార్‌లో శాంతి తిరిగి ప్రవేశించేందుకు ప్రభుత్వం అనుమతించకపోవచ్చుననే జయప్రకాశ్ ప్రకటనను ప్రస్తావిస్తూ ఆయన ప్రతీహత ఎత్తుగడను ఎదుర్కొనాలని కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీలు యితర ప్రజాతంత్ర శక్తులు నిర్ణయించుకోవటంతో జయప్రకాశ్ కాళ్ళు దెల్లబడుతున్నట్లున్నదని శ్రీ రాజేశ్వరరావు అన్నారు అరెస్టు ద్వారా కానీ పెద్ద నాయకుడిగా పోజు పెట్టాలనుకుంటున్నారు అవిధంగా జరిగితే కాస్త లేని సమయంలో హింసాయుతఘటనలు జరుగుతాయని అది తన విప్లవ ప్రతీహత ఉద్యమాన్ని యితర రాష్ట్రాలలో వ్యాపింపచేసేందుకు తోడ్పడుతుందని జయప్రకాశ్ భావిస్తున్నారు ప్రధాన మంత్రితో చర్చలకు సిద్ధమేనంటూ చేసిన ప్రకటన తన విచ్ఛిన్న కార్యకలాపాలను మరుగుపరచుకునే ఎత్తుగడ మినహా మరొకటికాదు అందులో ఆయన వక్రబుద్ధి కాలేదని అన్నాను

ప్రజాతీరక శక్తుల ఐక్యతను పాడింపటం ద్వారా ప్రజల తక్షణ సమస్యలను పరిష్కరించి వారిని సమీకృతం చేయటంద్వారా జయప్రకాశ్ విప్లవ ప్రతీహత సిద్ధాంతం, రాజకీయాలు, అతరణను ఓడించవచ్చును. ఓడించాలి

ఈ సమస్యపై మార్క్సిస్టుపార్టీ పోషలిస్టు పార్టీలనాయకత్వ పైభాగాన శ్రీ రాజేశ్వరరావు నిశితంగా అందించారు. అయినింకా యిలా అన్నారు

మార్క్సిస్టు పార్టీ నాయకులు కొంతసేపు జయప్రకాశ్‌తోపాటు వుంటారు మరికొంతసేపు అలా వుండరు మార్క్సిస్టు పార్టీ నాయకులు జయప్రకాశ్ ఉద్యమాన్ని బలపరుస్తారు అయితే అదే సమయంలో గుత్తాధిపతులు, బ్లాక్‌మార్కెటీర్లు, దొంగ విల్వదార్లు తోడ్పాటునిచ్చే జనసంఘ్ ఆర్ ఎస్ ఎస్ ఆధిపత్యంలో వున్నాయనే కారణంతో ఉద్యమంలో చేరకు జయప్రకాశ్ ఉద్యమం అన్యాయమనుచు దాన్ని బలపరుస్తున్న అభివృద్ధి నిరోధక పాసిస్టు శక్తులు మండి యాంత్రికంగా ఎలా చేరు చేస్తారో మార్క్సిస్టుపార్టీ నాయకులే వివరించాలి మార్క్సిజం లెనినిజం తెలియక పోయినా బుద్ధిజ్ఞానం వుంటే అవిధంగా చేరు చేయలేమని చెప్ప వచ్చును ఆయన గొడుగు క్రింద సమీకృతమయిన అభివృద్ధి నిరోధక, పాసిస్టు శక్తులకు జయప్రకాశ్ ఉద్యమానికి మార్క్సిస్టుపార్టీ ఏకీకృత కార్యక్రమాలు సహాయం చేస్తాయనటం దాస్తవం కాదా: కాంగ్రెసుపార్టీ దాని ప్రభుత్వ వ్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి, ప్రజల బాధలను తొలగించేందుకు మేము సిద్ధం ఉమ్మడి ఉద్యమాలకు సంబంధించి మా సూచనను మార్క్సిస్టుపార్టీ తిరస్కరించింది ఉమ్మడి ఉద్యమాలకు మేముసిద్ధం ఉమ్మడి ఉద్యమాలకు కలసిరావలసిందిగానూ స్నేహ హస్తాన్ని మరోసారి చాపుతున్నాం ఇంకా సమయం వుండగానే యీ హానికరమైన సంకానుండి వెనక్కి రావలసిందిగా నాయకత్వంపై వత్తిడి చేయవలసిందిగా మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలకు వారి వెనుక వున్న ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నాను

మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలతో కుమ్మక్కయినందుననే సోషలిస్టుపార్టీ యిక్కడ చెక్కబలుందని నాయకులు గమనించాలి ఏ కారణాలతోనైనా మితవాద పార్టీలతో కుమ్మక్కయిన ఏ వామపక్షపార్టీ కూడా ప్రజల్లో బలపడలేదని హెచ్చరిస్తున్నాను సోషలిస్టుపార్టీ తమ ఆత్మహత్యా సదృశ ఎంపికను వదలుకొని వక్రంలో అది ప్రజాస్వామ్యబద్ధమైన వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో హాని కలుగచేయటమే గాక పార్టీయే పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నాను ఈ ఆత్మహత్యాసదృశవంతాన్ని వదులుకుని యితర వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో కలిసే పద్ధతిగా సోషలిస్టుపార్టీ కార్యకర్తలు ప్రజలు చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను

ప్రజలను ఉద్యమాలలో సమీకరించేందుకు పోరాటాల వైపు నడిపించేందుకు మితవాదుల అభివృద్ధివిరోధకుల ప్రాబల్యం ఎరవరాల, పాత్రూత్వాదుల కుట్రలను ఓడించేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతత్వాన్ని ఎర్పాటు చేసేందుకు దేశాన్ని ప్రజాస్వామ్యం ప్రజాసంక్షేమం సోషలిజం వైపు తీసుకు వెళ్ళేందుకు వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు కాంగ్రెసు వాదులలోని ప్రగతిశీల శక్తులు సమైక్యంగా వాలాలనే కమ్యూనిస్టుపార్టీ ఎదానాన్ని మరోసారి శ్రీ రాజేశ్వరరావు పునరుద్ఘాటించాడు

బ్యాంకుల ప్రస్తుతరుణ విధానం కొనసాగింపు

ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబరు 28

రానున్న సీజనులో అంక్షలతో కూడిన ప్రభుత్వ రుణ విధానం కొనసాగుతుందని ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడి తెలియ చేశారు

స్వల్పకాల రుణాలకు సంబంధించి ప్రాధాన్యతలను రిజర్వు బ్యాంకు అక్టోబరు 29వ తేదీన ప్రకటిస్తుందని తెలిపారు

ప్రభుత్వరంగ బ్యాంకు డైరెక్టర్ల తోను ఆర్థిక సంస్థల డైరెక్టర్లతోను సుదీర్ఘ ఉర్వల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకులవద్ద ప్రస్తుతం వున్న వనరులతోనే స్వల్పకాల రుణాలను ప్రస్తుత సీజన్‌లో సరిపెట్టుకోవలసి వుంటుందన్నారు అదనంగా సృష్టించిన డబ్బులో బ్యాంకులకు అదనపు వనరులు సమకూర్చి పెట్టటం జరగదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియచేశారు

ద్రవ్యోల్బణాన్ని నిరోధించటంతోపాటు పూర్తిగాఅభివృద్ధి స్తంభించిపోకుండా వుండే విధంగా రిజర్వుబ్యాంక్ రుణ విధానం వుంటుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు

ద్రవ్యోల్బణాన్ని ఏ విధంగా అరికట్టాలనే ప్రధాన లక్ష్యంతో రుణ విధానం వుంటుందన్నారు అయితే అదే సమయంలో అభివృద్ధిలో పూర్తి స్తంభన ఏర్పడే పరిస్థితి రాకుండా చూడటం జరుగుతుం దన్నారు

గిరాకీ సీజన్‌లో రుణాలకు సంబంధించి ఎక్కువ డిమాండుపుంటుంది కాబట్టి రిజర్వు బ్యాంక్ యీడిమాండ్‌ను తీర్చేందుకు యథా విధిగా కొన్ని తర్యలను తీసుకుంటుంది. గిరాకీగావుండే బిజీసీజన్ పూర్తవటంతోవ్యవస్థలో సృష్టించిన డబ్బు అనేది లేకుండా వుండే విధంగా చర్యలు వుండాలనేదే యీ రోజు చర్యలలో అవగాహన అని తెలియ చేశారు

వస్త్రధాన్యాలు, వంటదార, వంట నూనెలు ఇంధనం, కంట్రోలు వస్త్రాలు మొదలైన వినియోగ వస్తువుల ఉత్పత్తి పెంచటానికి అత్యున్నత ప్రాధాన్యత నివ్వటం జరుగుతుందని అలాగే వ్యవసాయ పరికరాలకుకూడ ప్రాధాన్యత అభిస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు

28 న కర్నాటక మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ

హుబ్లీ అక్టోబరు 28

మరో 7 8 మందికొత్తవారితో ఈ నెల 28నతమ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించ మన్నట్లు కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ డి దేవరాజ్ ఉర్స్ నేడు తెలిపారు

ఆయన ఇక్కడ పత్రికా వారితో మాట్లాడుతూ కొత్త మంత్రుల జాబితాను సమర్పించేందుకు 28 న ఆయన గవర్నరును కలవ మన్నట్లు చెప్పారు

ప్రస్తుత మంత్రులు ఎవ్వరూ తగ్గించబడ రని కూడా తెలిపారు పునర్వ్యవస్థీకరణపై అధిష్ఠానవర్గంతో చర్చలు జరిగ అనంతరం శ్రీ ఉర్స్ ఢిల్లీనుండి నేటిసాయంత్రం బెంగుళూరుకు తిరిగివచ్చారు

బీహార్ కాంగ్రెస్‌లో విభేదాలు

శ్రీ దరోగరాయ్ వివరణ

మద్రాసు, అక్టోబరు 28

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి కె బారువా బీహారు ఎర్పడినవల్ల రాష్ట్రీ కాంగ్రెస్‌లో ఏర్పడిన అంతరంగిక కలహాలు సమసిపోగలవనే ఆశాభావాన్ని ఆర్థిక మంత్రి శ్రీ దరోగ ప్రసాద్ రాయ్ నేడు వెల్లడించారు

ఎత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ బారువా చాలా సమర్థుడైన వ్యక్తి అని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో ప్రత్యర్థి వర్గాలను కూడదీయగలరని అన్నారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని ఎదుర్కొనుటకు శ్రీ బారువా యిచ్చే సలహాలను రాష్ట్రీ కాంగ్రెస్ అచ్చితంగా అమలు జరుపుతుందని అన్నారు

ఉద్యమం కేవలం పట్టణాలకేపరిమితమై వుందని అదీ ఆర్ ఎస్ ఎస్, జనసంఘ్ నడుపుతున్నదని అన్నారు

అంతకుముందు శ్రీ రాయ్ తమిళనాడు మురికివాడల నిర్మూలన బోర్డు అధ్యక్షులు శ్రీరామ అరంగన్నార్‌తో చర్చలు జరిపారు.

ఇల్లాంటి మురికివాడల నిర్మూలన బోర్డును బీహారులో కూడా ఎర్పాటుచేయడం జరుగుతుందని పాట్నా రాంచి జంషెడ్‌పూర్‌లలో మురికివాడలు పెరిగిపోతున్నాయని, వీటి నిర్మూలనకు ఒక పథకం ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నదని పత్రికలవారితో అన్నారు

బీహార్‌నుండి సర్వసేవాసంఘ నాయకుని బహిష్కరణ

పాట్నా అక్టోబర్ 28

జయప్రకాశ్ నారాయణ్ సన్నిహిత సహచరులైన అఖిల భారత సర్వసేవా సంఘ ప్రధాన కార్యదర్శి ఆచార్యరామ్మూర్తి ఠాకూర్‌దాస్‌బాంగ్ ఉత్తరప్రదేశ్ యువజన సమితి నాయకులు శ్రీమతి సరళ బిడారి యానను బీహార్ నుండి రాష్ట్రీ ప్రభుత్వం బహిష్కరించింది

వివిధ రాష్ట్రాలనుండి బీహార్ ఆందోళనలో పాల్గొనేందుకువచ్చిన మరో 10మందిని కూడ బహిష్కరించేందుకు ఉత్తర్వులు సిద్ధంగా వున్నాయని అధికారవర్గాలు తెలిపాయి

అధిష్ఠానవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 28

బీహార్ కాంగ్రెసు పార్టీ నాయకత్వంలో మార్పులు చేయకుండ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని ఎదుర్కొనేందుకు శక్తి యుక్తులన్నింటిని కేంద్రీకరించ వలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం భావిస్తున్నట్లు యు యన్ ఐ విలేకరి తెలుపుతున్నారు

సిమ్లా ఒప్పందం పరిధిలో వివాదాల పరిష్కారం

సోవియట్-పాక్‌ల సంయుక్త ప్రకటన

మాస్కో అక్టోబరు 28

ఉపఖండంలో సుస్థిరశాంతిస్థాపన లక్ష్యంతో సిమ్లా ఒప్పందం ప్రకారం భారత్ పాకిస్తాన్‌ల మధ్యగల అన్ని వివాదాలు పరిష్కరించవలగలవనే విశ్వాసాన్ని సోవియట్ యూనియన్-పాకిస్తాన్‌లు ప్రకటించాయి

పాక్ ప్రధాన మంత్రి మాస్కో పర్యటన అనంతరం విడుదలైన సంయుక్త ప్రకటనలో యీవిషయాన్ని పేర్కొన్నారు

గతంలో జరిగిన ఒప్పందాలను ఉపఖండ దేశాల ప్రభుత్వాలు అమలుపరచటాన్ని కొనసాగించటంతోపాటు ఉపఖండంలో పూర్తిగా మామూలు పరిస్థితుల ఏర్పాటుకు నిర్మాణాత్మక చర్యలు తీసుకోవటం జరుగుతుందనే అభిప్రాయాన్ని ప్రకటించాయి

పాకిస్తాన్-అఫ్ఘనిస్తాన్ మధ్య ఉద్రిక్తతను ప్రస్తావిస్తూ శాంతియుత సహజీవన సూత్రాల ఆధారంగా శాంతియుత పద్ధతుల ద్వారా సమస్యలు పరిష్కరించవలగలవనే విశ్వాసాన్ని రెండు పక్షాలు ప్రకటించాయి

వాణిజ్య ఆర్థిక సంబంధాలను పెంచుగు పడుచుకొనాలనే నిర్ణయాన్ని పాకిస్తాన్-సోవియట్ యూనియన్‌లు ప్రకటించాయి

పరస్పర అవగాహన మైత్రి వాతావరణంలో జరిగిన యీ చర్చల సందర్భంగా ప్రస్తావనకు వచ్చిన అంశాలపై రెండు పక్షాల మధ్య సారూప్యతను ప్రతిబింబించిందని ప్రకటన తెలిపింది

పాకిస్తాన్‌తో కొత్త వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసేందుకు సోవియట్ సంసిద్ధతను వ్యక్తం చేసింది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని కొసిగిన్ భుట్టోల మధ్య జరిగిన రెండురోజులచర్చలలో అంగీకరించారు.

భుట్టో పత్రికాగోష్ఠి

శాంతి పురోగతి ఆర్థికాభివృద్ధి మూడు దేశాల ప్రజలకు లభించేందుకు గాను ఉపఖండంలో ఉద్రిక్తతలను పూర్తిగా నిర్మూలించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తుందని మాస్కోలో భుట్టో చెప్పారు

మాస్కో నుండి టెహరాన్ బయలుదేరే ముందు విలేకరులతో మాట్లాడుతూ బ్రెజ్నెవ్, కొసిగిన్‌లతో జరిపిన చర్చలు మరింతగా రెండు దేశాల మధ్య అవగాహనకు దోహదం చేసిందని చెప్పారు

కమ్యూనిస్టుల శ్రమదానం

చిలకలూరిపేట అక్టోబరు 28

చిలకలూరిపేటప్రాంతంలో విదంరమూడి ఉప్పులపాడు గ్రామాలమధ్య నల్లమడి వాగుపై గల వంతెన మరమ్మతు కార్యక్రమంలో ఈ రెండు గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

మచిలీపట్నం ఆర్. టి. సి. డిపోలో నిరవధిక నిరశన

మచిలీపట్నం అక్టోబరు 28

ఆర్ టి సి అధికారుల నిర్లక్ష్యవైఖరికి నిరసనగా మచిలీపట్నం డిపోలో ఈ నెల 25 నుండి శ్రీ అబ్దుల్ అలీమ్ నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించాడు

డ్యూటీ దాట్టలలో మోటారు వాహనాల చట్ట ప్రకారం పైమింగ్స్ మార్చాలని, కనీస విశ్రాంతి సమయాన్ని కార్మికులకివ్వాలని అక్టోబరు 12 తేదీనుండి పెంచిన యి ధారానికిగాను అదనపు బిల్లులు పెంచాలని టికెట్ క్లాకుల పరవరా సక్రమంగా చేయాలని కార్మికుల బదిలీలవల్ల యాజమాన్యం నిరంకుశ వైఖరిని విడనాడాలని తదితర కోర్కెలతో ఈ నెల 12 నుండి మచిలీపట్నం డిపో ఆర్ టి సి కార్మికులు రిలే నిరాహార దీక్షలు జరుపుతున్నా ఆ సమస్యలపై డివిజనల్ మేనేజరు ఎటువంటి చర్య తీసుకొనకపోవటంతో కార్మికులలో ఆగ్రహం పెరుగుతోంది

అధికారుల యీ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఈ నిరవధిక నిరశన ప్రారంభించబడింది

డివిజనల్ మేనేజర్ కనీసం యిప్పటికైనా జోక్యం చేసుకొని సమస్యల పరిష్కారానికి పూనుకోవలసిందిగా ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా బ్రాంచి కార్యదర్శి శ్రీ బి రామారావు డిమాండ్ చేస్తున్నారు.

డాక్టర్ ఖొరానాకు ఫెలోషిప్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ హర్ గోవిందర్ ఖోరానాకు అమెరికా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ మొదటి ఫెలోషిప్‌ను యిచ్చింది

ఫెలోషిప్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరణ్ సింగ్ యిస్తూ జాతీయ పరిశోధన పరిజ్ఞాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలనేది రాజకీయ నాయకుల దృక్పథంపై ఆధారపడి వుంటుందన్నారు.

పోలీస్ ఫైటో ఎగ్జిబిషన్

విజయవాడ అక్టోబరు 28

పోలీసులగూర్చి తెలుసుకొనండి అన్న పోలీస్ ఎగ్జిబిషన్‌కు రాష్ట్రీ బి జి పి శ్రీ అబ్దుల్ సలాంఖాన్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు

పోలీస్ రెస్టహౌస్‌లో యీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు పురాతన రిజర్వుడ్డు విధిలో అందోళనా సమయాల్లో తీసిన ఫొటోలను ప్రదర్శించారు

ప్రెసిడెంట్ గ్రాంట్ శ్రీలంకోటలోనూ తీసిన ఫొటోలను బి జి పి ప్రశంసించారు ఈ ప్రదర్శనను నవంబరు 3 వ తేదీ వరకు ఉదయం ఎదిగంటలనుండి 12 గంటల వరకు, సాయంత్రం గం 5 నుండి గం 8 వరకు పొరుబు ఉచితంగా చూడవచ్చు.

అఖిల భారత చెరకు రైతుల సదస్సు

ఒరిస్సాలోని అస్కాలో నవంబరు 4 వ తేదీన

హైదరాబాదు అక్టోబరు 28

చెరకుధర ఉన్నత రు 175/ లుగా నిర్ణయించ వలసిందిగా కోరుతూ ఆందోళనచేసే నిమిత్తం ఆందోళనా కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఒరిస్సా రాష్ట్రంలోని అస్కాలో నవంబరు 4 వ తేదీన అఖిల భారత సదస్సు జరపాలని అఖిలభారత చెరకు ఉత్పత్తిదారుల సంఘ కార్యనిర్వహణ సంఘం నిర్ణయించింది

దున్న చెరకు ధర రు 85 లుగా నిర్ణయించినందుకు కార్యనిర్వహణ సంఘ అధ్యక్షులు శ్రీ కొండాసింగ్, ఎం పి కార్యదర్శి శ్రీ డి కె పండా ఎం పి ఒక ప్రకటనలో విమర్శించారు చక్కెర ఉత్పత్తిని హెచ్చించేందుకై, చెరకు గిట్టుబాటుధర నిర్ణయించవలసిందిగా భర్గవా కమిటీ సిఫార్సు చేసినప్పటికీ ప్రభుత్వం గత సంవత్సరం కంటే కేవలం రు 5/- మాత్రమే పెంచడంవల్ల, అక్షలాది చెరకు రైతాంగం సంచదార ఫ్యాక్టరీ యజమానులదయాదాక్షిణ్యాలపై ఆధారపడేట్లు చేసిందని అన్నారు గత రెండు నెలల్లోనే చక్కెర ధరలను పెంచి వినిమయదారులను కార్మికులను తీవ్రంగా దోచుకోవడంద్వారా చక్కెర ఫ్యాక్టరీల యజమానులు రు 11 కోట్లు సంపాదించారని తెలిపారు

దేశంలోని అన్ని ప్రాంతాలనుండి చెరకు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సదస్సును జయవంతం చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు

ఆంధ్రనుండి సదస్సుకు హాజరయ్యేవారు మద్రాసు హౌరా మెయిల్‌లోకాని హైదరాబాదు హౌరా ఎక్స్‌ప్రెస్‌లోకాని వచ్చి బరంపురం స్టేషన్‌లో దిగి, వాలంటీర్ల సహాయంతో అక్కడినుండి బస్సులో అస్కా చేరాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

ఈ సదస్సుకాన్ని ఎలిమినేటుచేసుకుని ఆంధ్రప్రదేశ్ నుండి చెరకు రైతుల అధిక సంఖ్యలో వెళ్ళి సదస్సులో పాల్గొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఎజ్ఞప్తి చేసింది

దేశంలో ప్రజాస్వామ్యానికి మతవాద,మితవాదశక్తుల ప్రమాదం

గుంటూరు మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటి సభలో శ్రీ మొహిత్ సేన్ ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు అక్టోబరు 24

దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అధికారంలో వున్న కాంగ్రెసుపార్టీ పార్లమెంటరీ వేదికలలో కొనసాగించలేక పోతున్నదని మరొకవైపున మితవాద మతవాద శక్తులు ఎడమిత నియంతృత్వం పేరిట ఈ మాత్రపు ప్రజాస్వామ్యంకూడ కొనసాగకుండుటకు పోరాడుతున్నారని ఈనెల 23 వ తేదీన గుంటూరు ఏ డి హాలులో మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యాన జరిగిన సభలో ప్రముఖ మార్క్సిస్టు సిద్ధాంతవేత్త భారత కమ్యూనిస్టు నాయకులు శ్రీ మొహిత్‌సేన్ అధ్యక్షత వహించారు

పట్టణ మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యాన ఈనెల 23వ తేదీ సాయంత్రం ఏ డి హాలులో మేధావుల, ప్రజాతంత్ర వాదుల బహిరంగసభ జరిగింది

సభకు హిందూకళాశాల ఇంగ్లీషు శాఖ అధిపతి శ్రీ టి వి జి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటి కమిటీ కార్యదర్శి శ్రీ ప్రభాకరరావు స్వాగతం చెప్పారు

శ్రీ మొహిత్‌సేన్ ప్రసంగం

శ్రీ మొహిత్‌సేన్ ప్రాచీన భారత దేశ విశిష్టతను వివరిస్తూ వేల సంవత్సరాల ప్రాచీన నాగరికతతో మొహంజోదారో హరప్పాల నాగరికత వెల్లివిరిసిన మహా దేశం భారత దేశమని ఎరుకుల్ల ఆరోగ్య రక్షణకు నేడు వున్న ముడుగు పాడుదల పొరకాల్యాలు వేల సంవత్సరాల క్రిందటే అవలంబించబడినవని అన్నారు

ప్రా

అంతర్జాతీయ వార్తలు

కొలంబో: శ్రీలంక విముక్తి ఇంగేయ (విముక్తిగ్ర) పేరిట ఇక్కడి కొత్త పార్టీ ఏర్పడింది. 1971 లో తిరుగుబాటు జరిపిన జనతా విముక్తి పెరమున యువకులు తమను బలవంతపు మార్గం కాదని సూతన పార్టీ కార్యదర్శి గుణశేఖర వ్రకటించారు.

బ్రస్సెల్స్: కొత్త అంతర్జాతీయ ఒప్పందంపై ఇంకా చర్చలు సాగుతుండగా భారత్ పాకిస్తాన్ తూర్పు దక్షిణ కొరియా అక్కడ కామన్‌మార్కెట్ ఎత్తి ఇక్స్‌పైర్ కోటాలను తాత్కాలికంగా పెంచింది.

జొహెన్‌బర్గ్: అంగోలాలో కాల్పుల విరమణకై విముక్తి సంఘటన (ఎం పి ఎల్ ఎఫ్) పై దక్షిణ ప్రభుత్వం నిన్న ఒక ఒప్పందంపై సంతకాలు చేసింది.

వియన్నా: 1976 లో మాంట్రియల్‌లో జరగబోవు ఒలింపిక్ పోటీలకు ఒలింపిక్ క్రీడాలను ఏథెన్స్ నుండి అధునాతన లేజర్ కిరణాల సాయంతో మాంట్రియల్ తీసుకు వస్తారని పోటీ నిర్వాహకులు తెలిపారు.

వాషింగ్టన్: వాటర్‌గేట్ కుంభకోణం విచారణలో వైట్‌హౌస్ మాజీ సలహాదారు జాన్ డీన్‌పై జరిగిన రెండురోజుల ప్రాథమిక విచారణ నిన్న ముగిసింది.

అమెరికాలో ఆహారం వస్త్రాల ధరలు విపరీతంగా పెరగడంతో సెప్టెంబర్‌లో దేశీయ వ్యయం సుమారు 1.2 శాతం పెరిగింది. గత 25 ఏళ్ళలో ఇంతటి పెరుగుదల ఎన్నడూ లేదు.

బ్యూనోస్ మార్కిస్: పోర్చుగీసు దళాలు, ఫ్రెలిమో మధ్య మొన్న జరిగిన ఒప్పందంవల్ల రాజధానిలో శాంతియుత పరిస్థితులు ఏర్పడ్డాయని మొజాంబిక్ ప్రధాని జోకిమ్ చిస్సనో చెప్పారు.

టోక్యో: జపాన్‌కు అమ్మే క్రూడాయిల్ ధరను బారెలకు 5 సెంట్ల నుండి 12.80 డాలర్లకు తగ్గించేందుకు పై నాలుగేళ్ళ తీర్చింది.

పెషావర్: వాయవ్య సరిహద్దురాష్ట్రంలో ఇటీవలి 100 బాంబు పేలుడు సంఘటనకు సంబంధించి 113 మందిని అరెస్టు చేసినట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించింది.

ఫ్లోరిడా: రక్తం గడ్డకట్టకుండా ఉండేందుకు అగ్నేయాసియాకు చెందిన పాము విషంనుండి కొత్తమందును అమెరికా శాస్త్రజ్ఞులు తయారుచేశారు.

మాస్కో: పై నీరియా నదులు నుండి నీరు మళ్ళించి 3400 కి.మీ.ల మార్గం గుండా కజకస్తాన్‌కు వనరుల్యాపనం చేసే దీర్ఘకాలిక ఎత్తకంపై నది ప్రారంభమైంది. దీనివలన 10 లక్షల ఎకరాల్లో సత్తికొత్తగా పండుతుంది.

లండన్: లేబర్ పార్టీ అధ్యక్షుడుగా ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న తిరిగి ఎన్నికయ్యారు. గత పన్నెండేళ్లుగా వరుసగా ఆయన తన ఎదనికి ఎన్నికవుతూనే ఉన్నారు.

లండన్: అల్‌స్టర్ (ఉత్తర ఐర్లండ్) లోని 15 వేల బ్రిటిష్ సేనల ఉపసంహరణకై అడుగుడు లేబర్ పార్టీ మెంబు ఎత్తుగా నిన్న ప్రధానోద్యమం ప్రారంభించారు.

ఆఫ్రికన్ ప్రతినిధులు లేకుండా రొడీషియాతో సంప్రదించబోము

బ్రిటన్ వెల్లడి

లండన్ అక్టోబరు 22

కొనసాగుతున్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనకుండా రొడీషియా రాజ్యాంగ సమస్య పరిష్కారానికి సంప్రదింపులు జరిపే సమస్యలేదని బ్రిటిష్ అధికారులు తేల్చివేశారు.

రాజ్యాంగ సభ జరగడం హర్షదాయకం కాని ప్రధాని ఇయాన్ స్మిత్, అలాగే ఉదాహరణకు ప్రస్తుతం జైలులో ఉన్న కొందరు ఆఫ్రికన్ నాయకులు లేక పోతే సభ సంప్రదంగా ఉండలేదు" అని అధికార వర్గాలు తెలిపాయి.

రొడీషియా సమస్య పరిష్కారానికై ఇటీవల జాంబియా, టాంజానియా బోట్సువానాలతో బ్రిటన్ సంప్రదిస్తోంది. మొజాంబిక్ స్వతంత్ర రాజ్యంగా అవతరించడంతో స్మిత్ మైనారిటీ ప్రభుత్వం ఒప్పందానికి వచ్చేందుకు తగిన ఒత్తిడి రాగలదని బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ కాలాగన్ చెప్పారు.

నిడదవోలు గూడ్సుయార్డులో దొంగతనాలు

నిడదవోలు అక్టోబరు 26

విజయవాడ మండి షాపింగ్‌కు ఒక వర్తకుడు 240 బస్తాల పెసలు బుక్ చేయగా యీ నెల 18 న నిడదవోలు గూడ్సుయార్డులో వానిని మరొకవ్యాగన్‌కు మార్చినపుడు 10 బస్తాలు తగ్గించి లోడు చేశారు.

దీనిపై అనుమానం కలిగిన వ్యాపారి వ్యాగన్ తయారుచేసేటప్పుడు సిద్ధంగా వుండగా రైల్వే వారికి విన్నవించారు. వ్యాగన్ సీలుతెరచి చూడగా 10 బస్తాలు తక్కువ వున్నాయి. దగ్గరలోనేదాచిన 10 బస్తాలను వ్యాగన్‌లో పేయబడు ప్రయత్నించిన వారిని బస్తాలతో సహా రైల్వే సిబ్బందికి అప్పజెప్పారు. దీనిని రైల్వే రక్షక సిబ్బంది ఒకరు కానూరు గ్రామ వర్తకునకు అమ్మినట్టు తెలియవచ్చింది. నిడదవోలు గూడ్సుయార్డులో చాలాకాలం నుండి యిటువంటి దొంగతనాలు జరుగుతున్నాయని తెలియవచ్చింది. ఈ విషయమై రైల్వే ఎస్ ఐ స్పెక్టర్ శ్రీ యం గంగరాజు దర్యాప్తు చేస్తున్నారు. (వి వి)

పొదిలి, పరిసర ప్రాంతాల్లో భారీవర్షాలు; ఇద్దరు మృతి

చెరువులకు గండ్లు, పంటలకు నష్టం, సహాయక చర్యలపై శ్రీ రంగారెడ్డి వివరణ

హైద్రాబాద్ అక్టోబరు 27

పొదిలి పట్టణం, పరిసర ప్రాంతాలలో ఈ నెల 22 న భారీ వర్షాలు కారణంగా పెద్ద చెరువులకు గండ్లు ఏర్పడాయి. ఇద్దరు వ్యక్తులు కూడా దారి తీశాయి. 98.98 మిల్లి మీటర్ల వర్షం పడింది.

269 ఇళ్ళు పూర్తిగా గాని కొంత మేరకుగాని దెబ్బతిన్నాయి. 300 ఎకరాల చెరువు క్రింది భూములు ఇసుక దిబ్బ వేయబడుటగాని మునిగిపోవటంగాని జరిగింది.

అర్థిక మంత్రి శ్రీ ఏడతల రంగారెడ్డి నిన్న ఇక్కడ యీ ఎకరాలు వెళ్లడించారు. ఇళ్లు కూలిపోయి 60 సంవత్సరాల వృద్ధుడు, 45 సంవత్సరాల స్త్రీ మృతి చెందారు. అస్వస్థతతో వున్న మరో మహిళను స్థానిక మిషన్ హాస్పిటల్‌లో చేర్చారు.

వరద ఆకస్మిక కారణంగా 64 మంది పోతులు 64 మేకలు తప్పిపోవటంగాని, కొట్టుకుపోవటంగాని జరిగింది.

పొదిలి చెరువుకు గండ్లుపడి, వరదనీరు అలవు పొంగిపారి దిన్న చెరువులు కూడా తెగి మొత్తం పెద్ద చెరువు కింద 800 దిన్న చెరువుక్రింద 100 ఎకరాలలో పంట దెబ్బతిన్నది.

సహాయ కార్యక్రమాలు

సహాయ కార్యక్రమాల గురించి శ్రీ రంగారెడ్డి వివరిస్తూ తప్పిపోయినవారి రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి రు 1000 ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసినట్లు చెప్పారు. దెబ్బతిన్న కుటుంబాలకు నిత్యం పంచిపెట్టేందుకు రు 1000 మంజూరు చేయబడింది.

నష్టపోయిన యింటి యజమానికి లేదా అద్దెకుంటున్న వారికి ఒక్కొక్క యింటికి రు. 100 50 చొప్పున మొత్తం రు 22 950 23 వ తేదీన ఆర్థిక సహాయం అందజేశారు.

రెండు చెరువులక్రింద మిగిలిన 800 ఎకరాల పంటను కాపాడేందుకు చెరువుల్లో నీరు నిలిచేలా చుట్టూ కట్ట కట్టారు.

మరమ్మతులు చేసేందుకై రు 3.69 లక్షలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఇసుకదిబ్బవేసి లేదా మునిగిపోయిన పొలాలకు నష్టపరిహారంగా స్థానిక భూమి తనఖా బ్యాంకులద్వారా అప్పులిచ్చే విషయంకూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది అన్నారు.

పశువులు మేకలు కోల్పోయిన వారికి వెంటనే అప్పులు ఇవ్వబడతాయి.

సహాయపై స్పష్టమైన అవగాహనతో సహాయక చర్యలు తీసుకొనేందుకై శ్రీ రంగారెడ్డి యీనెల 30న పొదిలిలో ఎర్పాటు చేస్తారు.

సైప్రస్‌పై అలీన దేశాల తీర్మానం

న్యూఢిల్లీ అక్టోబర్ 27

సైప్రస్ సమస్య పరిష్కారానికి టర్కీ పాటు బడ్డ అలీన దేశాల జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఒక ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెడతాయి.

పోలుదారంనాడు అసెంబ్లీలో సైప్రస్ సమస్యపై చర్చ జరుగుతుంది. తీర్మానాన్ని ప్రతిపాదించే దేశాలలో యుగోస్లావియా అల్జీరియా మాలి గుయానా జాన్జిబార్ ఉన్నాయి.

నవంబర్‌లో సైప్రస్‌కు మకారియోస్

నవంబర్ అంతరులోగా సైప్రస్‌కు తిరిగి వెళ్ళనున్నట్లు ఆర్చిబిషప్ మకారియోస్ బ్రోరిజాలోని సెంట్ పీటర్స్ బర్గ్‌వద్ద తెలిపారు.

ఐక్య రాజ్య సమితిలో సైప్రస్‌పై తీర్మానం ముగిసిన తర్వాతనే స్వదేశం తిరిగి వెళతానన్నారు.

ఐక్యరాజ్యసమితి దినోత్సవం

విజయవాడ అక్టోబరు 26

నవంబర్ అయిన్‌కడ్ యీనెల 17 న ఐక్యరాజ్యసమితి దినోత్సవం జరిపింది. యీ సందర్భంగా జరిగిన సభకు కృష్ణ అధ్యక్షులు శ్రీ యలమంచిలి తుంగ్రేశ్ అధ్యక్షత వహించారు.

విశాలాంధ్రా సంపాదకులు శ్రీ పి రామచంద్రారావు ఆంధ్ర అయోలా కళాశాల అధ్యాపకులు శ్రీ కె శేషగిరరావు ప్రసంగించారు.

కృష్ణ సంయుక్త కార్యదర్శి శ్రీ చైతన్య వందన సమర్పణ చేశారు.

ప్రొ॥ ఎరిక్‌సీన్ ఎన్నిక

న్యూఢిల్లీ అక్టోబరు 6

అంతర్జాతీయ కరెంట్ శాస్త్రజ్ఞుల సంస్థకు 1974 77 సంవత్సరానికి ఇంగ్లండుకుచెందిన ప్రొఫెసర్ ఎరిక్‌సీన్ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

అఖిలభారత వైద్య శాస్త్ర సంస్థ (ఢిల్లీ)కి చెందిన శ్రీ ఎస్ కె. మాన్‌తంద్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

ఈయనతో పాటుగా 10మంది కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేశారు.

అదాయం పన్ను మినహాయింపుకై అభ్యర్థన

తిరుపతి దేవస్థానం

తిరుపతి అక్టోబరు 26

తిరుమల తిరుపతి దేవస్థానం హుండీల ద్వారా సేకరిస్తున్న నిధులకు ఆదాయపు పన్ను మినహాయింపు యివ్వాలని దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ అన్నారావు కేంద్ర అర్థికమంత్రి శ్రీ సి సుబ్రమణ్యంకు విజ్ఞప్తి చేశారు.

నిన్న తిరుపతిని దర్శించిన కేంద్ర మంత్రికి ఆయన పై విజ్ఞప్తి చేశారు.

అజ్ఞాత వ్యక్తులనుండి హుండీలద్వారా సేకరిస్తున్న ఈ నిధులు విద్య వైద్య పథకాలతోపాటు అనేక సాంఘిక ప్రయోజనాలకొరకు వినియోగింపబడుతున్నాయని అన్నారావు మంత్రికి తెలియచేశారు.

ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతుందని మంత్రి శ్రీ సుబ్రమణ్యం వాగ్దానం చేశారు.

అరెస్టు కావాల్సిన స్మగ్లర్ల జాబితా విడుదల

తమిళనాడు ప్రభుత్వంచే

మద్రాసు అక్టోబరు 26

మీసా క్రింద అరెస్టుకు ఉత్తర్వులు చేయబడి ఇంతవరకు తప్పించుకొని తిరుగుతున్న 30 మంది స్మగ్లర్ల జాబితాను తమిళనాడుప్రభుత్వం ఈనెల 24న విడుదల చేసింది.

ఈ జాబితా ప్రకారం ఒకరు కోయంబత్తూరుకు 19 మంది మద్రాస్ నగరానికి చెందినవారు.

విదేశాలకు పారిపోయినట్లు చెప్పబడే ప్రముఖ స్మగ్లర్ అహ్మద్ యూసఫ్ ఈ జాబితాలో వున్నాడు.

ఇంతవరకు రాష్ట్రంలో 55 మంది స్మగ్లర్లను మీసాక్రింద అరెస్టు చేసినట్లు పోలీసు కమిషనరు తెలియచేశారు.

బొంబాయిలో 5 కేజీల గంజాయి స్వాధీనం

దక్షిణ బొంబాయిలో ఇద్దరు వ్యక్తులనుండి పోలీసులు 5 కేజీల గంజాయిని స్వాధీనంచేసుకొని వారిని అరెస్టుచేశారు.

పూనాలో రు 8 లక్షలు స్వాధీనం

అదాయపుపన్ను అధికారులు ఇటీవల పూనా కాణా, మరొక 8 గ్రామాల్లో జరిపిన దాడుల్లో రు 8 లక్షల విలువచేసే బంగారం నగలు రికార్డుల్లో చూపని నగదు స్వాధీనం చేసుకొన్నారు.

పూనా నగరంలో ఒక కంట్రాక్టర్ ఇంటిపైన జరిపినదాడిలో అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకొన్నారు.

భావనగర్‌లో రు 19 లక్షల కనగనూనె విల్వల స్వాధీనం

నిన్న పౌర సరఫరా అధికారులు జరిపిన దాడిలో ఒక సూనె వర్తకునికి చెందిన గోదాములో రు 19 లక్షల విలువచేసే కనగనూనె దొంగ విల్వలను స్వాధీనం చేసుకొన్నారు.

హైద్రాబాద్‌లో అగ్గిపెట్టెల వ్యాగన్ స్వాధీనం

తమిళనాడులోని విరుదునగర్ నుండి ఢిల్లీకి సంపుతున్న అగ్గిపెట్టెల రైల్వే వ్యాగన్‌ను సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు నేడు హైద్రాబాద్‌లో స్వాధీనం చేసుకొన్నారు. ఈ వ్యాగన్లో రు 50 వేల విలువచేసే అగ్గిపెట్టెలున్నాయి.

ఈ అగ్గిపెట్టెలను తయారుచేసే సంస్థ ఎక్సైజ్ పన్ను చెల్లించలేదని అధికారులు తెల్పారు.

బొంబాయిలో స్మగ్లర్ బెలిఫోన్ కనెక్షన్లు తొలగింపు

మీసాక్రింద అరెస్టుచేయబడిన స్మగ్లర్లకు చెందిన 40 టెలిఫోన్ కనెక్షన్లను తొలగించుటకు బొంబాయి టెలిఫోన్స్ డిపార్టుమెంటు సుత్తువ్వలు చేసింది. మొత్తం 72 అనార్జి కనెక్షన్లు వున్నట్లు టెలిఫోన్ డిపార్టుమెంటు తెలుసుకొన్నది.

వార్తాపత్రికల సిబ్బంది నిరసన సమ్మె బంగ్లాదేశ్‌లో

ఢాకా అక్టోబరు 26

బంగ్లాదేశ్ కేంద్ర న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ కార్యాచరణ సమితి పిలుపుమేరకు బంగ్లాదేశ్‌లోని వార్తా పత్రికలు వార్తా సంస్థలకు చెందిన సిబ్బంది నేడు 6 గంటల పేపు నిరసన సమ్మె జరిపారు.

అక్టోబరు 28 న నియమించబడిన వేతనబోర్డు మొదటి సమావేశంలోనే తాత్కాలిక భృతిని ప్రకటించాలని డిమాండు చేస్తూ ఈ నిరసన సమ్మె జరిపారు.

బంగ్లాదేశ్‌లో 3 వార్తా సంస్థలు 12 వార్తా పత్రికలున్నాయి.

ఇంధన విధాన కమిటీ సూచనలు

న్యూఢిల్లీ అక్టోబరు 24

భవిష్యత్తులో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పథకాలు బొగ్గు ఉత్పత్తి రవాణా పథకాలకు అనుగుణంగా వుండాలని ఇంధన విధాన కమిటీ సూచించింది.

వచ్చే రెండు దశాబ్దాలలో బొగ్గు అవసరాలు 6 రెట్లు పెరగనున్న దృష్ట్యా సమగ్ర పరిశ్రమల స్థలనిర్ణయం ఇప్పటినుండే ప్రారంభం కావాలని ఈ కమిటీ పేర్కొంది.

పారిశ్రామిక వినిమయదారుల బొగ్గు అవసరాలు పెరుగుకున్నందున అన్ని ప్రధాన పారిశ్రామిక ప్రాంతాలలోనూ బొగ్గు నిల్వలను నెలకొల్పాలని కోరింది.

బొగ్గు ఉత్పత్తితో సమన్వయంగా థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని చేపేందుకు అర్థవంతమైన పథకాలను రూపొందించాలని కమిటీ కోరింది.

బెంగాల్ బీహార్ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాలకు మరింత బొగ్గు రవాణాకు పథకాన్ని రూపొందించాలి. హల్దియా ఎరదీప్ రేవులలో బొగ్గు ఎగుమతికి సంబంధించిన కేంద్రాలను తొలగించేందుకు ప్రత్యేక పథకాలను తయారుచేయాలి. స్వంత అవసరాలకు అంతరాయం కలుగకుండా బంగ్లాదేశ్ బర్మా తదితర దేశాలకు బొగ్గు ఎగుమతి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలి.

కర్నూలు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రానికి స్థలం

పరిపప్ప వెల్లడి

కర్నూలు అక్టోబర్ 25

కర్నూలు పరిసరాల్లో 200 హెక్టార్ల స్థలాన్ని పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రానికి ఎంపిక చేసినట్లు రాయలసీమ ప్రాంతాభివృద్ధి బోర్డు అధ్యక్షులు శ్రీ కె నిరపప్ప నేడిక్కడ తెలియచేశారు.

కర్నూలుతోపాటు వివిధ ప్రదేశాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలను ఎర్పాటుచేయాలని ఇటీవల రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధిబోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

రాష్ట్ర మంత్రివర్గం యిందుకు ఆమోదం తెలిపింది.

బ్రిటిష్‌కోర్టు తీర్పుపై భారత్ ఆశ్చర్యం

లండన్ అక్టోబరు 24

బ్రిటన్‌లోని 4 వేల పైగా ప్రైవేట్ క్లబ్బుల్లో శ్వేతేతరుల ప్రవేశాన్ని నిషేధిస్తూ బ్రిటిష్ కోర్టు యిచ్చిన తీర్పుపై భారత హైకమిషన్ బ్రిటిష్ విదేశాంగశాఖ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ ఖండించింది.

ఈ సమస్యకు సంబంధించిన తీర్పాన్ని బ్రిటిష్ లేబరు ప్రభుత్వం వెంటనే మార్చవచ్చని భారత హైకమిషన్‌కు బ్రిటిష్ విదేశాంగ శాఖాధికారి సూచన ప్రాయంగా నిన్న తెలిపింది.

లండన్‌పైభాగాన వర్కింగ్ మెన్స్ క్లబ్ శ్వేతజాతేతర వ్యక్తి అంథోనీ షెర్రింగ్ ఆన్‌కు ప్రవేశం నిరాకరించడం చట్టవ్యతిరేకమని బ్రిటన్ న్యాయస్థానం (ఎగువ న్యాయకమిటీ) యిచ్చిన తీర్పును పురస్కరించుకొని భారత హైకమిషన్ ఆశ్చర్యం వ్యక్తం చేసింది.

అంథోనీ షెర్రింగ్‌టన్ తల్లి ఆంగ్లేయ వనిత. ఆయన తండ్రి అమెరికా దేశీయుడు. అంతేకాక షెర్రింగ్‌టన్ బ్రిటన్‌లోనే జన్మించాడు కూడా. అమెరికా పై మానిత దళంలో షెర్రింగ్‌టన్ ఎదిచేస్తున్నారు.

వినిమయంలో పొదుపు

రాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ అక్టోబరు 24

దేశం యిబ్బందులలో వున్నందున వినిమయంలో ప్రజలు పొదుపును పాటించాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ కోరారు.

ప్రస్తుత సీజన్ ఆహారోత్పత్తి దెబ్బతిన్నప్పటికీ దేశంలో కావలసినన్ని ఆహార ధాన్యాలున్నాయని దేశం నైతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదిన్నారు.

ఈద్ దసరా మిలన్ సందర్భంగా ఎర్రకోటపైన నభలో రాష్ట్రపతి ప్రసంగించారు. ప్రజలు విభిన్న మతాలకు చెందినవారైనప్పటికీ అన్ని మతాలు మానవుడంతా సమానమేనని బోధిస్తున్నాయని చెప్పారు.

తెనాలిలో ప్రభుత్వ ఉద్యోగుల కోఆపరేటివ్‌స్టోర్సు

తెనాలి అక్టోబరు 21

జిల్లాకలెక్టర్ శ్రీ తుంద్ర య్య నిన్న ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగుల కోఆపరేటివ్ స్టోర్సును ప్రారంభించారు.

అత్యవసరవస్తువుల సరుకు వంపిణీకి ప్రభుత్వం కోఆపరేటివ్ స్టోర్స్‌కు చేతనైనంత సహాయం అందచేస్తున్నదని స్టోర్స్ నిర్వహణకు శక్తి సామర్థ్యాలు, మంచి వ్యక్తిత్వం అవసరమని శ్రీ తుంద్రయ్య యీ సందర్భంగా ప్రసంగిస్తూ అన్నారు.

A WINDOW ON THE SOVIET UNION

MOSCOW NEWS — Weekly News-magazine — 1 Year 6.00 — 3-Year 12.00

SOVIET UNION — Illustrated Monthly — 1 Year 8.00 — 3-Year 18.00

SOVIET WOMAN — Monthly Magazine — 1 Year 6.00 — 3-Year 12.00

Sputnik — Monthly Digest — 1 Year 30.00 — 3-Year 60.00

Cultura and LIFE — Cultural Monthly — 1 Year 8.00 — 3-Year 16.00

Soviet Film — Screen Monthly — 1 Year 8.00 — 3-Year 16.00

SOVIET LITERATURE — Literary Monthly — 1 Year 8.00 — 3-Year 16.00

XXth CENTURY AND PEACE — Monthly — 1 Year 4.00 — 3-Year 8.00

FOREIGN TRADE — Monthly Trade Journal — 1 Year 80.00 — 3-Year 225.00

INTERNATIONAL AFFAIRS — Foreign Affairs Monthly — 1 Year 8.00 — 3-Year 16.00

New TIMES — Political Weekly — 1 Year 6.00 — 3-Year 12.00

TRAVEL TO THE USSR — Tourism Bi monthly — 1 Year 12.00 — 3-Year 24.00

UKRAINE — Illustrated Monthly — 1 Year 4.00 — 3-Year 8.00

SPORT ... USSR — Sports Monthly — 1 Year 4.00 — 3-Year 8.00

SOCIAL SCIENCES — QUARTERLY JOURNAL — 1 Year 36.00 — 3-Year 72.00

SOVIET MILITARY REVIEW — Illustrated Monthly — 1 Year 15.00 — 3-Year 30.00

NEWS FROM UKRAINE — Illustrated Monthly — 1 Year 5.00 — 3-Year 10.00

FAR EASTERN AFFAIRS — 1 Year 18.00 — 3-Year 30.00

SOCIALISM: THEORY & PRACTICE — 1 Year 10.00 — 3-Year 20.00

GIFT 12 sheet multi coloured Calendar for 1975 ONLY. Calendars limited subscribe early to avoid disappointment.

FOR NON RECEIPT OF MAGAZINES OR ANY DISCREPANCY OR CHANGE OF ADDRESS WRITE TO AGENCY CONCERNED

ADMARK

To Subscribers of Periodicals Published from the Soviet Union

Newspapers and magazines in English and Indian language published from the Soviet Union are supplied on subscription basis directly from the Soviet Union to the subscribers by post (supplier V/o Mezhdunarodnaya Kniga, Moscow G-200 USSR)

V/o Mezhdunarodnaya Kniga, Moscow, has agreements with 16 agencies in India for enrolling subscribers

A 12-sheet multi-coloured calendar only is offered to all subscribers as a free gift by the publishers of the magazines given through the agencies and their agents and only to subscribers enrolled during the subscription campaign, namely, from October 1 to March 31 No other gifts are offered by the publishers of the magazines or by the suppliers, V/o Mezhdunarodnaya Kniga

All enquiries and complaints about wrong addresses, changes of addresses or non-receipt of magazines, etc, should be addressed to the distributor concerned or their agent to whom the subscription amount has been paid

No such enquiries, complaints, etc, should be addressed either to V/o Mezhdunarodnaya Kniga, Moscow, or to the Embassy of the USSR in India or to the Trade Representation of the USSR in India

Reproduced below is the facsimile of the receipt issued by the Distributors of the periodicals published from the Soviet Union for enrolling subscribers during the subscription campaign period of 1974-75 The receipt is in two colours with light blue as background and an impression of black over it

These receipts have been issued separately for each magazines (indicating the name of the magazine) and also for one year and three years (indicating the subscription rate)

All intending subscribers are requested to enroll for magazine published from the Soviet Union and pay subscription ONLY against such receipts being issued


Receipt No. Date
INTERNATIONAL AFFAIRS English Monthly
only.
Received Rs 16.00 only
towards the subscription to INTERNATIONAL AFFAIRS
three years only.
Rs. 16.00
Sign. of Agent.
IMPORTANT
1. The receipt is valid only for the magazine mentioned above and no changes are allowed. Last date for receipt subscriptions on this receipt is 15th September 75.
2. CHILDREN'S BOOKS OR ANY OTHER BOOKS ARE NOT AVAILABLE ON SUBSCRIPTION BASIS.
3. GIFT — a 12-sheet multi-coloured calendar only and nothing else.
4. The subscriber should duly check the address set in the form leaving the place.
5. Magazine is sent direct from Moscow and the first issue may take 3 4 months to reach you.
I agree to the above.
Sign. of Subscriber.
New Age Printing Press, Ragh Jhansi Road, New Delhi-110055

- People's Publishing house (P) Ltd, Rani Jhansi Road, New Delhi-55
- Magazine Centre, F-82, First floor, Ghaffar Market, Karolbagh, New Delhi 5
- Peopel's Literary Centre, 9895, Navabganj, Delhi
- Nabajuga Granthalaya, Bajrakabati Road, Cuttack
- New Century Book House (P) Ltd, 6/30 Mount Road, Madras - Madurai - Coimbatore - Tiruchirapally - Thanjaur.
- Prabhath Book House Trivandrum - Ernakulam - Alleppey - Calicut - Cannanore - Udyogamandalam - Quilon
- Visalaandhra Publishing House, Eluru Road, Vijayawada-2.
- Navakarnataka Publications, Bangalore-9
- Magazine Centre, 2nd floor Ganapathi Bldgs, B.V.K Iyengar Road, Bangalore-55.
- PPH Book-stall, 190-B Khetwadi Main Road, Bombay-4
- People's Book House, Piramshah Manzil, Relief Road, Ahmedabad.
- Vijay Stores, Station Road, Anand
- People's Book House, Opp Patna College, Patna-4
- Manisha Granthalaya (P) Ltd., 4/3B Bankim Chatterjee Street, Calcutta-12
- National Book Agency (P) Ltd, 12 Bankim Chatterjee Street, Calcutta
- Bingsha Shatabdi 22/A, Arabindo Sarani, Calcutta-5.

స్థానిక సంస్థల ఎన్నికలలో 100 స్థానాలకు పోటీ

ముస్లింలీగ్ అధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు అక్టోబరు 26

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు విజయవాడ విశాఖపట్టణం విజాగాపటం నల్లగొండ కర్నూలు అదిలాబాదు కడప చిత్తూరు గుంటూరు మహబూబ్‌నగర్ వగైరా మరో 11 మున్సిపాలిటీలలోను 100 మంది అభ్యర్థులను పోటీ పెట్టనున్నట్లు ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ ఒక ప్రకటనలో తెలిపింది ఈ ఎన్నికలలో ముస్లిమేతరులైన హరిజనులను కూడా లీగ్ అభ్యర్థులుగా పోటీపెట్టనున్నట్లు ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సయ్యత్ (ఎం పి) నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో తెలియజేశారు

కొంపాయి మున్సిపల్ ఎన్నికలలోను, మహారాష్ట్రలోని కొన్ని యితర జిల్లాలలోను కూడా ముస్లింలీగ్ పోటీచేస్తుందని తెలిపారు

అఖిల భారత మజ్లిస్ ఎ-ఇత్తిహాదుల్ ముస్లిమీన్ కొనసాగిస్తున్న ప్రజాతంత్ర వ్యతిరేక తర్కలను ఆయన ఖండించారు మలేపల్లిలో జరిగిన బహిరంగసభలో కాను ప్రసంగిస్తుండగా, కొందరు గూండాలు వేదికమీదికి రాళ్ళు విసిరినందుకు ఆయన ఖండించారు

ముస్లింలీగ్ ప్రాదేశిక నభ్యత్వం సుమారు 1 కోటివరకు కలదనీ అయితే నాగాలాండు కాశ్మీరు హర్యానా, పంజాబులో మాత్రం నభ్యత్వం లేదని చెప్పారు

ముస్లిం లీగ్ బలహీనంగా వున్నప్పుడు అది షరతసంస్థ అయిందనీ బలంగా వున్నప్పుడు అది జాతీయ సంస్థ అయిందనీ కొందరు చేస్తున్న విమర్శలకు ఆయన సమాధానంగా అన్నారు కేరళలో మిశ్రమ ప్రభుత్వ స్థాపనకై ముస్లింలీగ్‌తో కాంగ్రెస్ మంతనాలు జరిపిందనీ అంతేకాక ముస్లిం లీగ్ నిర్జీవ శక్తిగా వున్న ప్రతిపక్షం కూడా కాంగ్రెసు తదితర పార్టీలు తమను బలవరచవలసిందిగా ముస్లింలీగ్ వద్దకువచ్చి కోరుతున్నాయనీ అన్నారు

బీహారులో ముస్లింలీగ్, జయప్రకాశ్ ఉద్యమాన్ని బలపరచాలని నిర్ణయం తీసుకోలేదనీ అయితే అవినీతి దరల పెరుగుదల యితర సమస్యలపై పోరాడుతున్న దృష్ట్యా ముస్లిం సామాన్యుడు జయప్రకాశ్ ఉద్యమంపట్లే వుంటుందని అన్నారు

కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగమనీ, అదే తమ తుదినిర్ణయమనీ ముస్లింలీగ్ పలుసార్లు చెప్పినట్లు ఆయన చెప్పారు

ముస్లిం ఎర్పనల్ లా మార్పుకాకి ముస్లింలీగ్ వ్యతిరేకమని అన్నారు

ముస్లింలీగ్ ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర ప్రదేశ్ మజ్దూర్ లీగ్" అనే పేరుతో ట్రేడ్ యూనియన్ విభాగాన్ని కూడా ఏర్పరచిందని తెలిపారు

దేశ ప్రజలను బహిరంగపరచే విధంగా కాశ్మీరు విషయంలో జరిగే తర్కలు వుండాలని ఆయన అన్నాడు.

ఈజిప్టులో 30మంది ప్రముఖ రాజకీయ ఖైదీల విడుదల

కైరో, అక్టోబరు 23

నాజర్ పాలనలో ఈజిప్టులో నిర్బంధింపబడిన 30మంది రాజకీయ ఖైదీలనుదలకై అధ్యక్షుడు సాదాత్ ఉత్తర్వు చేశారు

వారిలో నాటియుద్ధమంత్రి షామ్సుద్దీన్ గూడా వారి దళాధిపతి సాలాదాజర్ ప్రత్యేక దళాల నాయకుడు గలాల్ హమీదీ ఉన్నారు

1973 అక్టోబర్ యుద్ధం ప్రథమ వార్షికోత్సవసందర్భంగా వీరిని విడుదల చేశారు కీలకమైన ఫీల్డ్‌మార్షల్ అబ్దుల్ కరీమ్‌తోకలిసి నాజర్ సుకూలదోసేందుకు కుట్ర పన్నారన్న ఆరోపణతో వీరినిర్బంధించడం జరిగింది. మార్షల్ అబ్దుల్ ఆత్మహత్య చేసుకున్నట్లు అనాడు చెప్పబడింది

విడుదలఅయిన వారిలో సాదాత్‌కు వ్యతిరేకంగా జరిగిన అతివాదుల కుట్రకు పథకంరచించిన ప్రభుత్వాధికారు విద్దరున్నారు వారు కైరో మాజీ గవర్నర్ సాద్ జయంద్ అరబ్ సోషలిస్టు యూనియన్ పార్టీ కైరోశాఖ మాజీ కార్యదర్శి అబ్దుల్ మెగిద్ వరీదు ఉన్నారు అయితే వాటి అగ్రనాయకుడు అలీసాబ్రీ విషయం ఏమీ తెలియరాలేదు.

జాతీయవిద్యుత్‌గ్రిడ్ ఏర్పాటులో జాప్యం

శ్రీ కె పి పంత్

తండిపూర్ అక్టోబరు 26

జాతీయ విద్యుత్ గ్రిడ్ ఏర్పాటుకు కొంత సమయం తీసుకుంటుందని కేంద్ర విద్యుత్ మంత్రి శ్రీ కె పి పంత్ నేడిక్కడ అన్నారు

ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ ప్రాంతీయ విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌గా పటిష్టం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు

హిమాచల్‌ప్రదేశ్ జమ్మూ కాశ్మీర్‌లలో హైడెల్ ప్రాజెక్టులు పంజాబ్ హర్యానాలో థర్మల్ ప్రాజెక్టులు రాజస్థాన్‌లో అణు ప్రాజెక్టులు నిర్మించబడగలవన్నారు.

భారత హైకమిషనర్ నిరసన

బ్రిటిష్ కస్టమ్స్ అధికారుల ప్రవర్తనపై

లండన్ అక్టోబరు 23

భారత వాణిజ్య మంత్రి శ్రీ డి పి ధర్మ పాధ్యాయను గత వారం హీత్రో విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు మంత్రిగా రుజువు చేసుకుంటూ సాక్ష్యాధారాలు చూపవలసిందిగా కోరినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి ఇండియన్ హైకమిషన్ నిరసన తెలిపింది

భారతదేశానికి చెందిన సీనియరు అధికారులవల్ల ఇమిగ్రేషన్, కస్టమ్స్ అధికారులు లోగడ అనవసరంగా వ్యవహరించిన సందర్భాలు తలపనీ తిరిగి యీ సారి భారతదేశ మంత్రివర్గ కూడా అదే విధంగా ప్రవర్తించారనీ బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యదర్శి జేమ్స్ కాలాగన్‌కు హైకమిషనరు వి కె నెహ్రూ తెలియజేశారు తిరిగి యిటువంటి తర్కలు జరగకుండా తగిన తర్కలు ముందే తీసుకోవలసిందిగా ఆయన కోరారు

తానుమంత్రినని ధర్మపాధ్యాయ రుజువు చేసుకోవలసిందిగా ఆయన నెంబర్పున్న అధికారులకు హీత్రో విమానాశ్రయంలో కస్టమ్సు అధికారులు సూచించిన విషయం పాఠకులకు విదితమే

పేరుకొనిపోయిన రెడ్ టేపిజం

మంత్రి మునిస్వామి విమర్శ

మంగళగిరి అక్టోబరు 26

ప్రభుత్వ యంత్రాంగంలో పేరుకొనిపోయిన రెడ్‌టేపిజం మూలకంగా అభివృద్ధి కార్యక్రమాలు దెబ్బతింటున్నాయని నేడిక్కడ జరిగిన మంగళగిరి పంచాయతీ జనరల్‌బాడీ సమావేశంలో మాట్లాడుతూ మత్స్యశాఖ మంత్రి శ్రీ డి మునిస్వామి విరంగా విమర్శించారు

గ్రామాల్లోని చెరువులను చేపలపాట వేసే పండర్పంలో మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమితి అధ్యక్షులను, సర్పంచులను ఆయన కోరారు

గత 5 సంవత్సరాలుగా తెలంగాణాలోనూ, ఆంధ్రలోను వచ్చిన ఆందోళనల పలితంగా అభివృద్ధి కార్యక్రమాలు దెబ్బతిన్నాయని అన్నారు

సభకు అధ్యక్షత వహించిన మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జి గంగాధరరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సమితిలోని రోడ్ల అభివృద్ధికి రు. 10 లక్షలు ఖర్చు పెట్టినట్లు తెలిపారు

సాయంత్రం మంత్రి గంగాధర సహకార పాలవరవరా సొసైటీకి ప్రారంభోత్సవం జరిపారు

ఎక్సైజుశాఖ మంత్రి శ్రీ పురుషోత్తమ రెడ్డి పళువూర అనుపత్రికి ప్రారంభోత్సవం జరిపారు

సాయంత్రం జరిగిన బహిరంగసభకు పార్లమెంటుసభ్యులు శ్రీ వెదిగళ్ళ సత్యనారాయణ అధ్యక్షత వహించారు

సభలో మంత్రులు ప్రసంగించారు

పుదుచ్చేరి కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డిమాండ్

ఎన్నికలు జరపాలని

పుదుచ్చేరి అక్టోబరు 26

కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఎన్నికలు జరిపి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ సహాయివ్వనందుకు భారత కమ్యూనిస్టుపార్టీ పుదుచ్చేరి శాఖ కార్యదర్శి శ్రీ ఎన్ గురుస్వామి నేడు లెఫ్టినెంటు గవర్నరు చెడ్డీలాల్‌కు సమర్పించిన మెమొరాండంలో విమర్శించారు

లోగడ చేసిన నిర్ణయం మేరకు వచ్చే డిసెంబరులో అన్ని మునిసిపాలిటీలకు కమ్యూన్ పంచాయతీలకు ఎన్నికలు జరపవలసిందిగా కోరారు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌ల పదవులకు ఎన్నికలు జరపడంలో ఆలస్యం చెయ్యనని లెఫ్టినెంటు గవర్నరు హామీ యిచ్చారే కాని యింతవరకు ఆ హామీని నెరవేర్చలేదని ఆయన గుర్తు చేశారు

ఎరువుల పంపిణీలో చిన్న రైతాంగానికి ప్రాతినిధ్యం యివ్వాలని రాష్ట్రం వెలుపల భూములువున్న భూస్వాములకు ఎరువులు సరఫరా చెయ్యరాదనీ ఆయన కోరారు

పుదుచ్చేరికి "బి 2 హోదా యిచ్చి పోరంబోకు భూములు హరిజనులకు పంపిణీ చెయ్యవలసిందిగా కోరారు

ఉస్మానియా మెట్రిక్ అభ్యర్థులకు సూచన

హైదరాబాద్ అక్టోబరు 26

ఉస్మానియా యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలకు హాజరుకాగోరే అభ్యర్థులు పరీక్ష ఫీజు చెల్లించే గడువు పొడిగించబడింది

ప్రకటించబడిన 5-11 1974 మరియు 12 11 74 వ తేదీ లోపు ఫీజులు చెల్లించిన అభ్యర్థులు తమ దరఖాస్తులను 16 11 74 తేదీ లోపుగా అందజేయాలి.

నవంబర్ 16 వ తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు.

సాంఘిక బహిష్కరణకు పాల్పడేవారిపై తీవ్ర చర్యలు

చినమడూరు గ్రామంలో మంత్రి శ్రీ భాట్టం హెచ్చరిక

హైదరాబాదు అక్టోబరు 27

సాంఘికబహిష్కరణకువరుపాల్పడినా తర్క తీసుకుంటామని గ్రామాలలో భూస్వాములు పెత్తందార్లు స్వంత ప్రభుత్వాన్ని నడిపితే సహించబోమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి హెచ్చరించారు

నరంగల్‌జిల్లా జనగామ తాలూకా చినమడూరు గ్రామంలో భూస్వామి భాస్కరరెడ్డి ఒక వర్గం పేదలపై సాంఘిక బహిష్కరణ అమలు చేసినందువల్ల కమ్యూనిస్టుపార్టీ కారణ తీసుకొని ఈనెల 24 వ తేదీన మంత్రిని ఆగ్రామానికి తీసుకవెళ్ళారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు అరుట్లరామచంద్రారెడ్డి బద్దంఎల్లారెడ్డి (ఎంయల్ ఎ)రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కొండ్రు నుర్నారావు ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె నారాయణ కూడా మంత్రితో పాటు ఆ గ్రామానికి వెళ్ళారు

మంత్రితో పాటు స్థానిక శాసన సభ్యులు శ్రీ కాసాని నారాయణ జిల్లా కలెక్టర్ శ్రీ బాలారే అడిషనల్ పోలీసు సూపరింటెండెంటు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు కానిస్టేబుళ్ళు, రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షులు శ్రీ యతిరాజారావు వున్నారు

దాదాపు 20 మంది గ్రామస్థులు మంత్రి శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి ముందు వాంగ్మూలం యిచ్చారు తరువాత ఉభయ పక్షాలవారు కూర్చొని ప్రజల ఇబ్బందులను తీర్చడానికి పరిష్కారమార్గం గూర్చి చర్చించి ఒక అంగీకారానికి వచ్చారు

తరువాత శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గ్రామస్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ పేదలు కష్టజీవులు భూస్వాముల చేతిలో పావులు కారాదని బహిరంగా వుండాలని అన్నారు

పేదలమధ్య తగాదా వస్తే దానివలితంగా నష్టపోయేది పేదలేనని అందువల్ల తగాదాలకు పేదలు దూరంగా వుండాలని అన్నారు

గ్రామాలలో పెత్తందార్లు స్వంతప్రభుత్వంగా వ్యవహరిస్తే ప్రభుత్వం సహించదనీ, సాంఘిక బహిష్కరణను వెంటనే తొలగించాలని ఇకముందు ఎవరూ సాంఘికబహిష్కరణకు ఒడిగట్టినా వారిని అరెస్టు చేయవలసిందిగా పుత్తర్వులు యిచ్చామని మంత్రి చెప్పారు

ఇంకా మిగిలివున్న బండరాయి భూమిని రెండుమాసాలలోగా పంపిణీ చేయవలసిందిగా ఆయన కాసీల్దారును ఆదేశించారు కల్లుగీత చెట్లను యివ్వకుండా మిగిలిపోయిన వారికి వెంటనే చెట్లను యిచ్చే ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు

గ్రామంలో నెలకొల్పిన గొర్రెలపెంపకం సొసైటికి రుణసహాయం యివ్వడానికి కృషి చేస్తామని అన్నారు

అర్జున్‌పట్ల భూస్వామి రాజయ్య దురంతాలు

ఆదేరోజు సాయంత్రం చెర్యాల సమీపంలోని అర్జున్‌పట్ల గ్రామంలో స్థానిక భూస్వామి శ్రీ కె రాజయ్య ఆదుపుకున్న దుర్మార్గాలపై విచారణకు కమ్యూనిస్టు నాయకులతోపాటు జిల్లా కలెక్టరు ఇతర అధికారులు వెళ్ళారు వర్షం రావటం మూలంగా మంత్రి శ్రీ భాట్టం హైదరాబాద్ తిరిగివెళ్ళారు

శ్రీ రాజయ్య తనకు వ్యతిరేకులనుకున్న ప్రతి ఒక్కరిపై దాడులు జరిపించడం వందలు నష్టపరచడం ఉద్యోగాలు యిప్పిస్తానని డబ్బు గుంజడం స్త్రీలను అవమానపరచడం మోటదావులను మరగొట్టించడం తదితర అనేక దురంతాలకు పాల్పడుతున్నారని గ్రామ ప్రజలు కలెక్టరుకు తెలియజేశారు

స్వంత చెల్లెలి సాక్ష్యం

శ్రీ రాజయ్య సొంత చెల్లెలు కూడా కలెక్టరు ముందు వాంగ్మూలం యిస్తూ తనను ఎవ్వరును చేసి కొట్టించాడని తెలిపింది

రాజయ్య స్వభావాన్ని గూర్చి ఒక ఉద్యోగి చెపుతూ అయన పగలు ధర్మరాజు అని రాత్రి యమధర్మరాజు" అని తెలిపాడు

పగలు అంతా సవ్వుతూ మాట్లాడుతూవుండి రాత్రి గూండాలను పంపి దౌర్జన్యాలు జరిపిస్తాడని తెలిపాడు

శ్రీ రాజయ్య కలెక్టర్ ముందు వాంగ్మూలం యిస్తూ ప్రజలు చెప్పేవి అన్నీ అబద్ధాలని బూకరించారు

తన స్వంత నాణాలను గురించి కలెక్టరు అడుగగా రెండు సంవత్సరాలక్రితం ఎదో పనిచేయిస్తూ గుర్తుకోసం దాదాపు 300 విలువగలిగిన నాణాలను చేయించాడనని అన్నారు వాటిని కూలీలకు యిచ్చి వారానికి ఒకరోజున వాటి విలువగల డబ్బు యిచ్చేవాడినని చెప్పారు

ఆ నాణాలకు తాను సరుకు యిచ్చానని తరువాత శ్రీ రాజయ్య డబ్బు యిచ్చాడని ఒక షావుకారు చెప్పారు

కలెక్టరు విచారణను ముగిస్తూ ప్రజలంతా రాజయ్యకు వ్యతిరేకంగా చెబుతున్నారని దీనిని రాజయ్య గమనించి ఇకమీద క్రమంగా మెసగాలని చెప్పారు స్వంత నాణాలు ముద్రించి దాలా తప్పు చేశావని రాజయ్యను కలెక్టరు మందలించారు

గ్రామంలో ఇకముందు ఇలాంటిగొడవలు జరిగినట్లయితే మీపై క్రింద అర్జెంటు చేస్తామని హెచ్చరించారు

తాడేపల్లికి రక్షిత నీటిపథకం

తాడేపల్లి అక్టోబరు 26

తాడేపల్లి కి రక్షిత నీటి పథకాన్ని అమలు చేయడానికి అవసరమైన తర్కలు ప్రభుత్వం తీసుకొంటుందని నేడిక్కడ ఎత్తైత్ శాఖ మంత్రి శ్రీ వి పురుషోత్తమరెడ్డి హామీ ఇచ్చారు

రు 2ం లక్షల వ్యయంతో నిర్మించబడిన పంచాయతీ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విషయం తెలిపారు.

పళువుల అనుపత్రికి మత్స్యశాఖ మంత్రి శ్రీ డి మునిస్వామి శంకుస్థాపన చేసారు పశువందనం అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు

హరిజనులు అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులవల్ల ఆందోళన వ్యక్తంచేస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న గృహాలు భూములు ఉపకార వేతనాలులాంటి సౌకర్యాలను హరిజనులు పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు

మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీజి గంగాధరరెడ్డి మాట్లాడుతూ తాడేపల్లి లో పైప్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి అన్ని అవకాశాలున్నవని ఇందుకు అన్నివిధాల ప్రభుత్వంతోసహకరించ గలమని తెలిపారు

ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కర్నూలు శాఖ సమావేశం

కర్నూలు ఏప్రిల్ 27

ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కర్నూలుశాఖ కౌన్సిల్ సమావేశం ఈనెల 21న జరిగింది సమావేశానికి శ్రీ పైస్వామిరెడ్డి అధ్యక్షత వహించారు

ఈనెల 28 నుంచి 31 వరకు మూడవ దశ ఆందోళన నిబంధనలమేరకే పని ఉద్యమాన్ని ఎందుకు ప్రారంభించవలసి వచ్చిందో వివరించారు

ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ రాములు ప్రసంగిస్తూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న కోర్కెలను పరిష్కరించటంలో యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని వివరించారు

నిబంధనల మేరకే పని ఉద్యమాన్ని జయప్రదంగా పాటించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది

మెదక్ జిల్లాలో పార్టికల్ బోర్డుల మిల్లు ఏర్పాటు

హైద్రాబాద్, అక్టోబరు 25

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతమైన మెదక్‌జిల్లాలో రు 5 కోట్లవ్యయంతో పార్టికల్ బోర్డులు తయారు చేసేమిల్లు నిర్మాణానికి ఒక స్థానిక పారిశ్రామికవేత్తతో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఒప్పందం చేసుకొన్నది.

కొయ్య ప్రతిపాదికగా ఈ పరిశ్రమలో పాదా పార్టికల్ బోర్డులు బ్లిమినేటెడ్‌బోర్డులు ఉత్పత్తి అవుతాయి

సంయుక్త రంగంలో నిర్మించబడే ఈ పరిశ్రమలో 2500 మందికి ఉపాధి అభిస్తుంది

రాజమండ్రిలో బి. ఎన్. రెడ్డికి సన్మానం

రాజమండ్రి అక్టోబరు 27

సుప్రసిద్ధ తలనిత్ర దర్శకులు పద్మభూషణ్ బి ఎన్ రెడ్డికి ఇటీవల నవభారతి గురుకులం ఆడిటోరియంలో గురుకుల లలిత కళామండలి ఆధ్వర్యాన తనసన్మానం జరిపారు జిల్లా ఎరిషన్ అధ్యక్షులు శ్రీ ఎన్ బి వి కె సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు

శ్రీ యువకులు కె కె నాయుడు వరదా బ్రహ్మానందం కె కృష్ణాజీ పి బి వీరాచారి, మహతి ప్రభృతులు ఉపన్యసించారు

శ్రీ తిన్నయ బుల్లయ్య సన్మానపత్రం చదివి గురుకులం కళామండలి మెమెంటో బహూకరించారు శ్రీ సహదేవ మూర్తి ప్రకాశరావు తమ విరచిత భూపకళా గ్రంథాన్ని శ్రీ బి ఎన్ రెడ్డికి బహూకరించారు

శ్రీ కిశోర్ వందన సమర్పణ చేశారు

సిండికేట్ బ్యాంక్ స్వర్ణోత్సవాలు

మణిపాల్, అక్టోబరు 27

సిండికేట్ బ్యాంక్ దేశానికొక గర్వకారణమని దేశ ఆర్థిక సమస అను ఎదుర్కోవడంలో ఈ బ్యాంక్ ఎప్పుడూ ముందే ఉందని పరిశ్రమలు పౌరసరఫరాల కేంద్ర మంత్రి శ్రీ టి ఎ. పాయ్ అన్నారు

సిండికేట్ బ్యాంక్ వజ్రోత్సవాలను శ్రీ పాయ్ ఈ నెల 20 న ఇక్కడ ప్రారంభించారు

వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ టి ఎమ్ ఎ పాయ్ అధ్యక్షత వహించారు

జనరల్ మానేజర్ శ్రీ హెచ్ ఎన్ రావు వందన సమర్పణచేశారు.

ఉత్తర ఎమెన్‌లోని భారత రాయబారి మృతి

సానా అక్టోబరు 27

ఉత్తర ఎమెన్‌లోని భారత రాయబారి శ్రీ నజీర్ హుస్సేన్ నిన్న మరణించారు

గుండెపోటువల్ల ఆయన మరణించినట్లు తెలుస్తున్నది

రేడియో

మంగళవారం-అక్టోబరు 29

శక 1896 కార్తీక 7

హైద్రాబాద్ - (ఎ)

40.4 మీ (7140 కిలోహెర్జ్)

6 00 వందేమాతరం: 6 02 మంగళధ్వని కార్యక్రమ వివరణ: 6 10 భక్తిరంజని: గురుస్తుతి కీర్తనలు చెరువు హనుమయ్యమ్మ కృతులు 7 1ం సంగీత శిక్షణ: 7 30 సంగీతసుధ 7-40 ప్రాంతీయ వార్తలు: 7 4ం చిత్రసీమ: తొందన ఆనందనిలయం, తులసి కర్ణ: 11 45 ఉన్నత పాఠశాలలకు సాంఘికశాస్త్ర పాఠము 11 వ తరగతికి: 12 0ం సంగీత సుధ: ఎ కె పి నటరాజన్, క్లారినెట్: 1 10చిత్రసీమ విశాలి వరకట్నం అభిమానవంతులు భజేరంగడు 3 10 హైస్కూలువిద్యార్థులకు 8వ తరగతిఇంగ్లీషు పాఠం 5-30పాఠాల సావిత్రీదేవి 7 4ం గీత మాలిక 8 00 గదరాసుమతి (నాటిక)రచన ఏ వేంకటేశ్వరరావు: 8 30 పాఠాలసావిత్రి దేవి: 10 00 మదురై ఎస్ సోమసుందరం గాత్రం: 11 00 ఎమ్ ఎల్ వసంతకుమారి గాత్రం టి ఎమ్ ప్రభావతి గాత్ర సహకారం 12 00 ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీ (1380 కిలోహెర్జ్)

6-00వందేమాతరం 6-05భక్తిరంజని: దేశభక్తి గేయం మోక్షగుండ రామాయణ కీర్తనలు: హనుమాన్ చాలీసా: 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు): 7 30 భక్తి పిల్మ్ గేయాలు శ్రీభక్తహనుమాన్ చిరాంజీవి నేయి పరలక్ష్మి (పాత 8 20 తదలవాడ సత్యనారాయణ వయొలిన్: 11 45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12 05 తదలవాడిసత్యనారాయణ వయొలిన్: 1 20 చిత్రతరంగిణి 2 10 ఉన్నతపాఠశాలలకు 6 20 లలితసంగీతం: 7 4ంయువవాణి 8 00 నాటిక హైదరాబాదు నుండి రిలే 10 00 మదురై ఎస్ సోమసుందరం: 11 00 ఎమ్ ఎల్ వసంతకుమారి: 12-00 ప్రసార సమాప్తి

జూడీషియల్, నాన్ జూడీషియల్ స్టాంపుల అమ్మకానికి కౌంటర్లు

హైద్రాబాద్ అక్టోబరు 27

జూడీషియల్, నాన్‌జూడీషియల్ స్టాంపుల అమ్మకానికి నవంబరు 1 వ తేదీ నుండి ఈ క్రింది ప్రాంతాలలోని సబ్ రిజిస్ట్రారు ఆఫీసుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంటర్లు ఏర్పాట్లు చేస్తుంది.

శ్రీకాకుళం, నరసన్నపేట, విజయనగరం, కాకినాడ, రాజమండ్రి అమలాపురం మచిలీపట్నం విజయవాడ గుంటూరు తెనాలి నరసరావుపేట ఒంగోలు, గిద్దలూరు, ప్రొద్దుటూరు, కర్నూలు నంద్యాల ఆదోని చిత్తూరు, తిరుపతి మదనపల్లి, నిజామాబాదు మెదక్, కరీంనగర్ ఆదిలాబాదు వరంగల్ నల్లగొండ అమ్మం మహబూబ్‌నగర్‌లలో పై కౌంటర్లు ఏర్పాటు చెయ్యబడతాయి

పై కౌంటర్ల వద్ద నగదు చెల్లించి స్టాంపులు కొనుక్కోవచ్చును

ఆంధ్ర దేశమంతటా విజయవంతముగా నడుచుచున్న ఏకైక మహోన్నత చిత్రం!

75 వ రోజు

ఎదినిమ్ సమర్పించు

ఎమ్మెస్ విశ్వనాథన్

సోగ్గాడు

ఈస్మన్‌కలర్

దర్శకత్వం పట్టు

సంగీతం సత్యం మాటలు ఎన్ ఆర్ నంది

నిర్మాతలు

మురుగన్, కుమరన్, సరవణన్, బాలు

విజయాంబిజ్

AVM PRODUCTIONS



మీరు చవిమాసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది

హనీబీ బ్రాందీ చవిచూడండి ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

హనీ బీ బ్రాంది

ఆఫ్రెంచి అనుభూతి కోసం!

మార్కెట్ చేయువారు హెడ్ ఆఫ్ సేల్స్ తిమ్మిపెడ్

బ్రాండర్ చేయువారు మేకర్ పాపెల్ డిస్టిలరీస్

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్, టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి రామకృష్ణారావు. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ 520004R No. 1138/57